తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
16 డిసెంబర్ 2025
పేజీలు : 13
Follow :

మూడవ విడత పోలింగ్‌కు

# అన్ని ఏర్పాట్లు

- 16న పోలింగ్ సామాగ్రి పంపిణీ కి ఏర్పాట్లు చేయాలి
- ఎన్నికల విధులు కేటాయించిన పోలింగ్ బృందాలు పి.ఓ.,ఓ పి.ఓలు, జోనల్ అధికారులు విధులకు రిపోర్ట్ చేయాలి
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 15(జనం సాక్షి ):** ఈ నెల 17న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలపై ఎం.పి.డి.ఓ.లు, తహశీల్దార్ లు, ఎం.ఈ.ఓలు, జోనల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో వెబెక్స్ సమావేశం జిల్లాలో మొదటి, రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన విధంగా ఈ నెల 17 వ తేదీన జరిగే మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్ నుండి మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిం చనున్న జడ్చర్ల, బాలానగర్, భూత్పూర్, అడ్డాకల్, మూసాపేట్ మండలాల జోనల్ అధికారులు, ఎం.పి.డి.ఓ.లు, తహశీల్దార్ లు, మండల విద్యాధికారులతో పంచాయతీ కార్యదర్శులతో వెబెక్స్ నిర్వహించి మూడో విడత ఎన్నికల నిర్వహణ పై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడవ విడత ఎన్నికల పోలింగ్ ఈ నెల 17 కు ముందు రోజు నేడు ( డిసెంబర్ 16)న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లలో పోలింగ్ సామాగ్రి,బ్యాలెట్ బాక్స్ లు పంపిణీకి క్రమ పద్ధతి లో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద జోన్ వారిగా, రూట్ వారిగా గ్రామ పంచాయతీలకు పోలింగ్ సామాగ్రి పంపిణీకి సీటింగ్ ఏర్పాట్లు, కౌంటర్లు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.మూడవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించి పోలింగ్ బృందాలను పి.ఓ., ఓ.పి.ఓ లను వార్డ్ లకు, పోలింగ్ కేంద్రాలకు కేటాయించినట్లు తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో పోలింగ్ బృందాల జాబితా అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని అన్నారు. జోనల్ అధికారులు, పి.ఓ.,ఓ.పి.ఓ.లు ఉదయం 9 గంటల వరకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకోవాలని అన్నారు. మిగతా 13లో..

కాంగ్రెస్ బలపరిచిన

# అభ్యర్థులను గెలిపించండి

- ఉట్కూర్ నర్వ మండలాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మంత్రి
- గ్రామాల్లో భారీగా తరలివచ్చిన ప్రజలు



**మక్తల్, డిసెంబర్ 15 (జనంసాక్షి)** మక్తల్ నియోజకవర్గంలోని ఉట్కూర్, నర్వ మండలాల్లోని పలు గ్రామాల్లో రాష్ట్ర క్రీడ పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉట్కూర్ మండల కేంద్రం, పులిమామిడిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల తరపున జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉట్కూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ మద్దతుదారులైన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఇప్పటికే వేలకోట్ల రూపాయలతో మక్తల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ మద్దతుదారులైన సర్పంచ్ లను గెలిపించడం ద్వారా గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని తెలియజేశారు. రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని గుర్తు చేశారు. కొత్త రేషన్ కార్డులు, పేదవాడికి సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం లాంటి అనేక పథకాలను తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. ఇప్పటికే ఇందిరా మహిళా శక్తి స్వయం సంఘాలతో పెట్రోల్ బంక్ లు, ఆర్టీసి అద్దె బస్సులు నడిపిస్తున్నారని తెలిపారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నర్వ మండలంలోని మిగతా 4లో..

# అభివృద్ధి చేస్తాను నమ్మకం ఉంచండి

- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బండారు రాముడుని గెలిపించండి
- రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు



**వీపనగండ్ల,డిసెంబర్ 16 (జనం సాక్షి )** వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు, సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బండారు రాముడు మద్దతుగా ప్రచారంలో భాగంగా గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో గ్రామాలను చాలా అభివృద్ధి చేశామని అన్నారు. గ్రామంలో మిగతా 13లో..



## పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**శివ్వంపేట డిసెంబర్ 15 జనంసాక్షి :** గ్రామపంచాయతీ ఎన్నికల మూడో విడత పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ మూడవ విడత ఎన్నికల్లో భాగంగా సోమవారం మండల కేంద్రమైన శివ్వంపేట లోని ప్రవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూటర్ సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, వైద్యశిబిరం, అల్పాహారం, మిగతా 13లో..

శత శాతం ఓటింగ్‌లో

# పెద్ద ఎత్తున పాల్గొనాలి

- గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ శాతంలో రాష్ట్రంలో 05 స్థానంలో మెదక్ జిల్లా
- మొదటి విడతలో 88.56% రెండో విడత 88.80 % కలెక్టర్
- మూడో విడత పోలింగ్‌లో మెదక్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి
- ఈ నెల 17వ తేదీన మూడవ విడత పోలింగ్
- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 15 ( జనం సాక్షి):** శత శాతం ఓటింగ్లో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని, గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ శాతంలో రాష్ట్రంలో 05 స్థానంలో మెదక్ జిల్లా ఉందని, మూడో విడత ఎన్నికలలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రజలందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజలందరకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి, రెండవ విడత ఎన్నికలను ప్రశాంతం గా నిర్వహించినట్లే.. మూడవ విడత ఎన్నికల్లో వివిధ శాఖల అధికారులు సమన్వయముగా పని చేసి పూర్తి చేయాలని అన్నారు. ఈ నెల 17 వ తేదీన మూడవ విడత ఎన్నికలు జరిగే మండలాల్లో... నర్సాపూర్, చిలిపిచేడ్, కౌడిపల్లి, కొల్చారం శివంపేట, వెల్దుర్తి, మాసాయిపేట్ మండలాల్లో అత్యధికంగా ప్రజలు పాల్గొని రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు. మొదటి విడతగా మొదటి విడతలో 88.56% రెండో విడత 88.80 % కలెక్టర్ నమోదయిందని వివరించారు.



## మూడవ దశ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు అభ్యర్థులను గెలిపించాలి

### - మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ డిసెంబర్ 15 జనం సాక్షి:**
తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రతి గ్రామంలో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ స్థాయి వరకు చేరుతున్నాయని ఆయన పేర్కొన్నారు. సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం ద్వారా అమలవుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మేలు చేసే మరిన్ని కార్యక్రమాలు కొనసాగించనున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో మూడవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

## కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులని గెలిపించండి

### ఉమ్మడి వెల్దుర్తి మండలంలో ఆవుల రాజిరెడ్డి ప్రచారం



**వెల్దుర్తి డిసెంబర్ 15 జనం సాక్షి :**
ఉమ్మడి వెల్దుర్తి మండలం లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల్ని గెలిపించాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఓటర్లను కోరారు. మండలంలోని చేరిలా ఎలుకపల్లి అందుగులపల్లి ఆరెగూడెం మాసాయిపేట మానేపల్లి ధర్మా రం గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులని గెలిపించాలని ఆయన కోరారు. గత పది సంవత్సరాలలో ఒక్క గ్రామానికి అయినా ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారా అని ఆయ న అడిగారు. గ్రామాలలో కనబడుతున్న ఇందిరమ్మ ఇల్లు పార్టీలకు అతీతంగా అర్హులైన నిరుపేదలందరికీ కాంగ్రెస్ పార్టీ హయాంలోని ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా ఎంతోమంది అర్హులైన లబ్ధిదారులందరూ లబ్ధి పొందుతున్నారని ఆయన అన్నారు. మూడో విడత ఎన్నికల్లో అధిక గ్రామపంచాయతీలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు గత పది సంవత్సరాలలో మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ఉంచిందని ఆయన గుర్తు చేశారు.

# శివు గౌడ అంటే అభిమానం.. అప్యాయత..

### కున్సిలో ఘనంగా శివరాజ్ పాటిల్ జన్మదిన వేడుకలు

**కృష్ణ, డిసెంబర్ 15 (జనం సాక్షి):**
కృష్ణ మండలంలో పిలిస్తే పలికే నాయకుడిగా పేదల ఆపద్బాంధవుడుగా పేరొందిన కృష్ణ మండలం మాజీ జడ్ పిటిసి అంజినమ్మ తనయుడు, బిఆర్ఎస్ యువ నాయకుడు గురుజాల్ శివరాజ్ పాటిల్ 46వ జన్మదిన వేడుకలను మండలంలోని కున్సిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అభిమానులు, సన్మానాలు శాలువాతో, చెసి కార్య కర్తలు, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతు నాయకుడంటే నలుగురికి దారి చూపేవాడు మాత్రమే కాదు,తానే ముందుండి నడుస్తూ, తన వెంట ప్రజలను నడిపించేవాడే నిజమైన నాయకుడు శివ గౌడ అన్నారు.

**ప్రజలకు ఎల్లప్పుడూ చేరువలో ఉండే మన ప్రియతమ యువ నాయకుడు శివరాజ్ పాటిల్**

కృష్ణ మండల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ,ప్రజల సమస్యల కు ధైర్యంగా పరిష్కారాలు చూపే మీ నాయకత్వం అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తోందనీ పేర్కొన్నారు. మీ సేవాభావం, పట్టుదల, ప్రజల పట్ల ఉన్న అంకితభావమే మిమ్మల్ని ప్రత్యేకమైన నాయకుడిగా నిలబెట్టాయనీ అన్నారు. జన్మదిన శుభదిన సందర్భంగా మీకు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు,



మరింత ఉన్నతమైన రాజకీయ ప్రస్థానం కలగాలని కోరుకున్నారు.

అనంతరం శివరాజ్ పాటిల్ అభిమానుల మధ్య కేక్ కటింగ్ చేసి తన జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామ ప్రజలు పెద్దలు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్ధే తమ లక్ష్యం..

### మంత్రి సహాయంతో మండలంలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

### పెద్ద తండా గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ సంగ్యా నాయక్

### నూతన సర్పంచుకు సన్మానించిన తాండావాసులు

**రేగోడు, డిసెంబర్15(జనంసాక్షి)**
గ్రామ అభివృద్ధే తమ లక్ష్యమని, గ్రామాన్ని మండలంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని పెద్దతండా గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ సంగ్యానాయక్ పేర్కొన్నారు. ఈనెల11వతేదీన జరిగిన మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మెదక్ జిల్లా రేగోడ్ మండల పరిధిలోని పెద్ద తండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సంగ్యా నాయక్ గెలుపొందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సర్పంచ్ సంగ్యానాయక్ దంపతులకు తండావాసులు గ్రామంలోని మందిరం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా, పూలమాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అంతేకాకుండా తండాలోని అభిమానులు అందరూ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంగ్యా నాయక్ మాట్లాడుతూ నా గెలుపుకు సహకరించిన తండాలోని ప్రతి ఒక్క కార్యకర్తకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్తానని గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని తెలిపారు.

## నాడు సాగు బావి నేడు మురికి కూపం లా దర్శనం

**కోహెడ డిసెంబర్ 15:( జనం సాక్షి ):** నాడు సాగు బావిగా ఎంతో కరువు కాలంలో సైతం ఎంతో మందికి దాహార్థిని తీర్చి అలాగే నేడు మురికి కూపంలా తయారు



అయ్యింది. వివరాల్లోకి వెలితే కోహెడ మండల కేంద్రం లోని కొత్త బస్టాండ్‌ను ఆనుకొని ఉన్న “ఆవుదొడ్డ” బావి నేడు మురికి కూపంలా ఉంది. సదరు బావి కింద ప్రస్తుత కొంత మేరకు సాగు నీటికి ఉపయోగం అవుతున్న కానీ చుట్టూ ప్రక్కల కాలనీ వాసులు దానిని డంపింగ్ యార్డుగా తయారు చేశారు. స్థానిక గ్రామ పంచాయతీ అధికారులు దానిలో చెత్త చెదారం వెయ్యకుండా చూసి కాలుష్య నివారణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## జీహెచ్ఎంసీ డీలిమిటేషన్ ప్రజలకు మేలు కోసమే

### హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్

**డిసెంబర్ 15 జనం సాక్షి:** జీహెచ్ఎంసీ డీలిమిటేషన్ ప్రక్రియ ప్రజలకు అన్ని విధాలుగా సౌలభ్యం కల్పించడానికే చేపట్టామని హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శాస్త్రీయంగా వార్డుల పునర్విభజన జరగడం వల్ల ప్రతి ప్రాంతానికి సమాన రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. వార్డుల పునర్విభజన ద్వారా పాలన వికేంద్రీకరణ జరిగి ప్రజలకు మెరుగైన పాలన అందించవచ్చని, కార్పొరేటర్లు ప్రజల క్షేత్రస్థాయి సమస్యలను త్వరగా గుర్తించి పరిష్కరించగలుగుతారని తెలిపారు. జీహెచ్ఎంసీలో విలీనమైన 20 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతాలను సమంగా అభివృద్ధి చేయడం కూడా ఈ ప్రక్రియతో సులభమవుతుందని అన్నారు. ప్రతి వార్డుకు జనాభా, అవసరాల ఆధారంగా నిధుల కేటాయింపు సులభమవుతుందని, గతంలో ఓటర్ల జాబితా అసంబద్ధంగా ఉండేదని, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేకుండా సాంకేతికంగా పారదర్శకంగా డీలిమిటేషన్ ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. నీరు, డ్రెయినేజ్, రహదారులు, పారిశుధ్యం వంటి ప్రజా సేవలను ప్రణాళికాబద్ధంగా అమలు



చేయడానికి ఇది దోహదపడుతుందని తెలిపారు. వార్డుల పరిమాణం, విస్తీర్ణం తగ్గడం వల్ల ప్రజలు తమ ప్రజాప్రతినిధులతో నేరుగా సంప్రదించే అవకాశం పెరుగుతుందని, స్మార్ట్ సిటీ, మెట్రో, ఎక్స్‌ప్రెస్ కారిడార్ నిర్మాణాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యావరణ ప్రణాళికలకు డీలిమిటేషన్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ నెల 14వ తేదీన డీలిమిటేషన్ ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసి అభ్యంతరాల స్వీకరణ చేపట్టగా, నిన్నటి వరకు 1328 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈ రోజు, రేపు కూడా జీహెచ్ఎంసీ అభ్యంతరాలను స్వీకరిస్తుందని, పుర ప్రజలు ఏవైనా అభ్యంతరాలు ఉంటే జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్, జోనల్, సర్కిల్ ఆఫీసుల్లో తెలియజేయాలని మంత్రి పొన్నం కోరారు.

## గ్రామాలలో ఊపందుకున్న ప్రచారాల జోరు

**వెల్దుర్తి డిసెంబర్ 15 జనం సాక్షి**
మూడవ దశ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా ప్రచారాలు చివరి దశకు చేరుకున్నాయి. వెల్దుర్తి మండలం షట్పల్లి కలాం గ్రామంలో ప్రచారాలు జోరందుకున్నాయి. స్వతంత్ర అభ్యర్థిగా పడిగే శేఖర్ బరిలో నిలిచారు. గ్రామంలో గత రెండు సంవత్సరాల నుండి పడిన శేఖర్ సర్పంచుల కాలం ముగియడంతో గ్రామంలో అన్ని తానై ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు గ్రామంలో చేపట్టారు తన సొంత నిధులతో గ్రామంలోని వాడవాడలా వీధి దీపాలను అమర్చడమే కాకుండా చాలామంది నిరుపేదలకు ఆరోగ్య సమస్యలు ఏవి ఉన్న శస్త్ర చికిత్స నిమిత్తం వారి కుటుంబాలకు పెద్దకొడుకై నిలిచి వారికి ఆపన్న హస్తం అందించాడు. గ్రామంలో అన్ని పార్టీలు ఏకమై కూటమి కట్టిన శేఖర్ వెనుక రాజకీయాలకి అతీతంగా తాను చేసిన మంచి పనులకు గుర్తుగా గ్రామస్తులంతా ఆయనకు



మద్దతుగా నిలిచారు. ఆయనను కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకొని ఆయన సేవలు అందుకుంటామని గ్రామస్తులంతా ముక్తకంఠంతో తెలుపుతున్నారు. వాడవాడల కత్తెర గుర్తు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో పడిగసేకరణ సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించుకుంటామని పలువురు గ్రామస్తులు అంటున్నారు.



# మూడో విడత ఎన్నికల పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

## జిల్లా ఎస్పీ డి. జానకి



**మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 15(జనం సాక్షి ):** మహబూబ్‌నగర్ జిల్లాలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు అడ్డాకుల, బాలానగర్, జడ్చర్ల, మూసాపేట, భూత్పూర్ నవాబ్‌పేట మండలాల్లో 17-12-2025న ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు జరగనున్న నేపథ్యంలో, ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డి. జానకి తెలిపారు. మూడో విడత ఎన్నికల నేపథ్యంలో 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉన్నందున ఎన్నికల కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకన్నా ఎక్కువ మంది గుంపులుగా గుమికూడరాదని సూచించారు. పోలింగ్‌కు ముందు అనగా 15-12-2025 సాయంత్రం 5:00 గంటల నుండి పోలింగ్ పూర్తయ్యే వరకు సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుందని, ఈ సమయంలో ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్ స్పీకర్ల వినియోగం, ర్యాలీలు, బైక్ ర్యాలీలు పూర్తిగా నిషేధమని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపల, ఓటర్లు వెళ్లే మార్గాల్లో ఎలాంటి ప్రచారం, అడ్డంకులు, ఉద్రేకం లేదా ప్రలోభాలను సృష్టించరాదని హెచ్చరించారు. ఓటర్లకు ఇచ్చే చీటీలపై అభ్యర్థి పేరు, గుర్తు లేదా రాజకీయ పార్టీ పేరు ఉండరాదని, కేవలం తెల్ల కాగితంపై వార్డు నెంబర్ ఓటరు క్రమ సంఖ్య మాత్రమే రాసి ఇవ్వాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధిలో మొబైల్ ఫోన్లు, కార్డ్‌లెస్ ఫోన్లు, వైర్‌లెస్ సెట్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం పూర్తిగా నిషేధమని తెలిపారు. ఎన్నికల భద్రతా దృష్ట్యా మద్యం దుకాణాలు (వైన్ షాపులు) డిసెంబర్ 15 సాయంత్రం 05:00 గంటల నుండి డిసెంబర్ 18 ఉదయం 10:00 గంటల వరకు పూర్తిగా మూసివేయాలని, మద్యం అక్రమ రవాణా, నిల్వ లేదా వినియోగానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లు పోలింగ్ కేంద్రంలోకి గుర్తింపు కార్డులు (ఓటర్ కార్డు, ఆధార్ కార్డు తదితరాలు) మాత్రమే తీసుకురావాలని, ఇంక్, వాటర్ బాటిళ్లు, కత్తులు లేదా భద్రతా సిబ్బందికి అనుమానం కలిగించే ఇతర వస్తువులు అనుమతి లేదని తెలిపారు. పోలింగ్ పూర్తయ్యే వరకు పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో స్థానికేతరులు ఉండరాదని, ఓటు హక్కు వినియోగించుకున్న వెంటనే గుమిగూడకుండా తమ నివాసాలకు వెళ్లాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యాక విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు లేదా ప్రదర్శనలకు అనుమతి లేదని, నిషేధాన్ని ఉల్లంఘించిన వారిపై ఎమ్ సి సి ఉల్లంఘన కింద కేసులు నమోదు చేయబడతాయని జిల్లా ఎస్పీ డి. జానకి హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వచ్ఛంగా నిర్వహించేందుకు ప్రజలందరూ పోలీసులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ కోరారు.

# మూడో విడత ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- ◆ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్
- ◆ అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ పూర్తి



**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 15(జనం సాక్షి)** :గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో మూడో విడతలో ఎన్నికలు జరుగనున్న మక్తల్, మాగనూరు కృష్ణా, నర్వ, ఊట్కూరు మండలాల పోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతాలక్ష్మి సమక్షంలో నిర్వహించారు. ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించిన ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించారు. ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. అయితే నామినేషన్ల ఉపసం హరణ నాటికే ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు స్థానాలతో కూడిన గ్రామ పంచాయ తీలకు పోలింగ్ జరపాల్సిన అవసరం లేకపోవడం వల్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ నుంచి మినహాయింపు కల్పిం చారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తది తర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. రెండవ విడతలో 920 పోలింగ్ కేంద్రాల పరి ధిలో ఎన్నికల పోలింగ్ జరుగనుండగా, 20 శాతం అద నంగా సిబ్బందిని రిజర్వ్ లో ఉంచుతూ ర్యాండమైజేషన్ జరిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

- ◆ మంత్రి సహకారంతో గ్రామంలో మౌలిక వసతులు
- ◆ భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటా
- ◆ చిన్న చెల్మెడ సర్పంచ్ రుద్ర గాయత్రి కృష్ణ





**సంగారెడ్డి, డిసెంబర్ 15 (జనం సాక్షి)** గ్రామాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని మునిపల్లి మండలం చిన్న చెల్మెడ కాంగ్రెస్ సర్పంచ్ రుద్ర గాయత్రీ కృష్ణ పేర్కొన్నారు. ఆదివారం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేసి భారీ మెజార్టీతో గాయత్రి విజయం సాధించారు. సర్పంచిగా గెలుపొందినట్లు ప్రకటించగానే గ్రామ ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు భాజా భజంత్రీలతో టపాసులు పేలుస్తూ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా గ్రామంలో తెలిపారు. సోమవారం సర్పంచ్ గాయత్రి కృష్ణ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపించాలని గ్రామాభివృద్ధి కోసం కృషి చేసే బాధ్యత తనదన్నారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహాయ సహకారాలతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నం చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోని సంక్షేమ పథకాలు గ్రామంలోని అర్హులైన అందరికీ అందేలా చూస్తానని తెలిపారు. సర్పంచిగా తనను ఆశీర్వదించి గెలిపించిన గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.



## ఎన్నికల నిర్వహణపై అభ్యర్థులకు అవగాహన

**కృష్ణ, డిసెంబర్ 15:(జనం సాక్షి)** కృష్ణ మండలం కుసుమూర్తీ గ్రామ పంచాయతీ లో ఎన్నికల నిర్వహణపై స్టేజ్ టు ఎన్నికల అధికారి విధుర్ కుమార్ సోమవారం పోటీ చేస్తున్న అభ్యర్థులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 తేదీనాడు పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ఉంటుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ ప్రక్రియ మొదలవుతుందని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత ఉప సర్పంచ్ ఎన్నిక గెలుపొందిన వార్డు మెంబర్స్, సర్పంచ్, ఉప సర్పంచ్ లకు ధ్రువీకరణ పత్రం అందజేయబడుతుందని తెలియజేశారు.ఎన్నికలు సజావుగా శాంతి భద్రతలను కాపాడుతూ, ప్రశాంతంగా జరిగేటట్లు అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామ కార్య దర్శి ఆంజనేయులు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఉప సర్పంచ్, సభ్యులకు ఘన సన్మానం

- అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలి : బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్



**నారాయణపేట డిసెంబర్ 15(జనం సాక్షి):** నారాయణపేట మండలం జాజాపూర్ ఆదివారం రెండో విడత పంచాయితీ ఎన్నికల్లో విజయం సాధించిన బిజెపి ఉప సర్పంచ్ వార్డు సభ్యులను సోమవారం జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే గెలుపు కోసం కృషి చేసిన బిజెపి నాయకులను సన్మానించారు. ఉప సర్పంచ్ కే.లక్ష్మన్న,వార్డు సభ్యులు రత్నమ్మ, పి.అరుణ, సిరిగిరి శిరీష,కే.రవికుమార్ లను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పోటీ చేసిన 5 వార్డుల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించిన నాయకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బి.కిష్టప్ప,మాజీ వైస్ ఎంపిపి.రామకృష్ణ గౌడ్ ,మాజీ ఎంపిటిసి అర్.ప్రభాకర్,జిల్లా నాయకులు ఎల్.విఠల్ రావు,గ్రామ అద్యక్షుడు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## వరుసగా మూడోసారి బీఆర్ఎస్ సర్పంచ్ కైవసం

కేసిఆర్ చేసిన అభివృద్ధి పనులను చూసి పట్టం కడుతున్న గ్రామ ప్రజలు

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గురునాథ్ రెడ్డి

**రేగోడు, డిసెంబర్15 (జనంసాక్షి):** రేగోడు మండల పరిధిలోని దోసపల్లిలో పంచాయతీ ఎన్నికల్లో వరుసగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్ పీఠాన్ని కైవసం చేసుకుంటున్నామని దోసపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గురునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014,2019,2025 ఎన్నికల్లో పోటీ చేసి హ్యాట్రిక్ విజయాన్ని చేసుకున్నామని, గతంలో 2014 సంవత్సరంలో మంగలి లక్ష్మి సర్పంచ్‌గా గెలుపొంది 2019లో పట్లోళ్ల విజయలక్ష్మి, గెలుపొందా రన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మూడోసారి అమరసింహారెడ్డి 60 ఓట్ల తేడాతో గెలుపొందారని తెలిపారు. ఈ సందర్భంగా గుర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ చేసిన అభివృద్ధి పనులను చూసి గ్రామంలో గ్రామ ప్రజలు వరుసగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్తులకి ఓట్లు వేసి పట్టం కడుతున్నారని తెలిపారు.





## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**వెల్దండ డిసెంబర్ 15 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రానికి చెందిన బద్క మల్లేష్ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య కుటుంబాన్ని పరామర్శించి మృత దేహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. కుటుంబం అధైర్య పడకుండా ఎల్లప్పుడు అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుద్ధటి ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ చలిచిమల నిరంజన్, మాజీ మెంబర్ జంగిలి ప్రసాద్, వార్డు మెంబర్ సిర్సనగండ్ల శేఖర్,వార్డు మెంబర్ జంగిలి ఆనంద్, గొడుగు శివ,కట్ట అనిల్,పుట్ట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్‌కు సన్మానం



**వెల్దండ డిసెంబర్ 15 ( జనంసాక్షి ) :**
వెల్దండ మండలం లోని చెదురుపల్లి గ్రామ గౌడ సంఘం కమిటీ తరపున నూతనంగా ఎన్నికైన సర్పంచ్ దన్ సింగ్‌ను ఘనంగా సన్మానించారు.వారికి స్వీట్ లు తినిపించి పూల మాలలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ముందు ముందు రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధికి కృషి చేసి గ్రామాన్ని మంచిగా అభివృద్ధి చేసి ఎన్నో ఉన్నత స్థాయికి చేరాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య గౌడ్, తిరుపతయ్య గౌడ్, లింగమయ్య గౌడ్, యాదయ్యగౌడ్, శ్రీరాములు గౌడ్, మహేష్ గౌడ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**- వెల్దండ సర్పంచ్ - మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్**

**వెల్దండ డిసెంబర్ 15 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రానికి చెందిన బద్క మల్లేష్ అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం విషయం తెలుసుకున్న వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి నివాళులు అర్పించారు. అదేవిధంగా కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్నముని శీను, 6వ వార్డు మెంబర్ మారేపల్లి శీను, 2వ వార్డు మెంబర్ రంగనాథం, రషీద్, కొయ్యల పుల్లయ్య, బడక రామకృష్ణ, బడక బీరయ్య, రేవల్లి రాజు, భరత్ గౌడ్, బాబా, సమీర్, మట్టట భరత్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి






కల్వాల్, శ్రీపురం, రాయికోడ్, రాజుపల్లి, ఉందేకోడ్‌లలో ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపిస్తే ఆయా ఊర్ల అభివృద్ధికి బాటలు వేసిన వారమవుతామన్నారు. మీ అందరి ఆశీర్వాదం వల్ల నేను సర్పంచ్‌గా, జడ్పీటీసీగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా ఏదిగానని ఈ సందర్బంగా గుర్తు చేశారు. ఎంత ఎదిగినా నేను మీలో ఒక్కడినే అనే విషయం మరచిపోవద్దన్నారు. మూడో దశలో జరిగే పంచాయతీ ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ మద్దతుదారులైన సర్పంచులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అన్నీ గ్రామాల్లో మంత్రి పర్యటనకు ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేస్తున్నారా...? ఇవి తప్పని సరి

**కృష్ణ, డిసెంబర్ 15 (జనం సాక్షి):**
కృష్ణ మండలం తెలంగాణలో పంచాయతీ ఎన్నికల సందడి నెలకొంది. బుధవారం మూడో విడత ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఇప్పటికే ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ప్రజలు ఓటు చేసేందుకు గత కొద్ది రోజుల నుండి ఎదురుచూస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో ఓటు చేసేవారు. ఈ విషయాలు తెలుసుకోండి ఇప్పటికే అధికారులు నిర్వహణకు సర్వసిద్ధం చేశారు. ఎన్నికలతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది వినియోగించుకునేందుకు ప్రజలు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. గ్రామాల్లో పోటా, పోటీగా జరుగుతున్న ఈ ఎన్నికలు పెంచుతున్నాయి. ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన భద్రత ఏర్పాటుకు చేశారు ఎన్నికల అధికారులు ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించే ఒదుకు




చర్యలు చేపడుతున్నారు. అందులో భాగంగా ఓటర్లకు పలు కీలక సూచనలు జారీ చేశారు. ఓటర్ ఐడి లేకపోతే ఏం చేయాలి...??. పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేయడానికి మీ దగ్గర ఓటర్ ఐడి, లేదా ..?! ఓటర్ స్లిప్, లేకపోయినా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు, జస్ట్ ఓటర్ లిస్టులో మీ పేరు ఉంటే చాలు. అందులో మీ పేరు ఉండి మీ దగ్గర ఓటర్ కార్డు, ఓటర్ స్లిప్ లేకపోయినా, మీ ఓటు వేయొచ్చు, అందుకోసం మీరు కొన్ని ధ్రువీకరణ పత్రాలు అధికారులకు చూపించాల్సి ఉంటుంది. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ ఫోటో, పాన్ కార్డు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, లేదా పోస్ట్ ఆఫీస్ జారీ చేసిన ఫోటోతో కూడిన పాస్ బుక్ లో, పెన్షన్ పత్రం ,సర్వీస్ గుర్తింపు కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, యూనిట్ గుర్తింపు కార్డు, ఇండియన్ పాస్ ఫోటో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు, దివ్యాంగులు గుర్తింపు కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం ఫోటోతో కూడిన ఫ్రీడమ్ ఫైటర్ ఐడి కార్డు ఆర్టిఐ ద్వారా జారీ చేయబడిన ఎస్పిఆర్ స్మార్ట్ కార్డు, గుర్తింపు కార్డులు పై వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని చెప్పారు. ప్రతి ఓటమి తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాసౌమ్యని చాటాలని అధికారులు పిలుపునిచ్చారు.

## మూడో విడత పోలింగ్‌కు పటిష్ట బందోబస్తు..

**- ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు సెల్ ఫోన్లు తీసుకురావద్దు**
**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**మాగనూర్ డిసెంబర్ 15 (జనం సాక్షి)**
మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా నారాయణపేట జిల్లా లోని మక్తల్, మాగనూరు, ఉట్కూర్, కృష్ణ, నర్వ మండలాలలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాగే ఓటింగ్‌కి వచ్చే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు సెల్ ఫోన్లు తీసుకురావద్దని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల



వద్ద పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు అవస రమైన చోట అదనపు బలగాలను కూడా మోహరిస్తున్నట్లు వెల్లడించారు. పోలింగ్‌కు వచ్చే ఓటర్లు ఎట్టి పరిస్థితుల్లో సెల్ ఫోన్లు తీసుకురావద్దని జిల్లా ఎస్పీ స్పష్టంగా సూచించారు. మొదటి విడత, రెండో విడత పోలింగ్‌ల సమయంలో ఓటర్లు సెల్ ఫోన్లు తీసు కురావడం వల్ల వాటిని పోలింగ్ కేంద్రంలోకి అనుమతించ కపోవడంతో, అత్యవసరంగా బయట ఉన్న వ్యక్తులకు సెల్ ఫోన్లు అప్పగించడం జరిగిం దన్నారు. అయితే, ఓటు వేసి వచ్చేవరకు సెల్ ఫోన్ ఇచ్చిన వ్యక్తి అందుబాటులో లేకపో వడంతో పలు చోట్ల మిస్సింగ్ కేసులు నమోదు కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఉండేందుకు, మూడో విడత పోలింగ్‌కు వచ్చే ఓటర్లు పోలింగ్ కేంద్రాల పరిధిలోకి సెల్ ఫోన్లు, వాటర్ బాటిళ్లు, ఇంకు బాటిళ్లు తదితర నిషేధిత వస్తువులు తీసుకురావద్దని జిల్లా ఎస్పీ మరోసారి సూచించారు. అలాగే, ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు అధికారుల సూచనలను పాటిస్తూ, శాంతియుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వకుండా, ఇన్సిడెంట్ ఫ్రీగా పోలింగ్ పూర్తి చేయడమే జిల్లా పోలీసుల లక్ష్యమని తెలిపారు.

# పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ

**చేసేటప్పుడు బ్యాలెట్ పేపర్లు ఆర్వోలు తనిఖీ చేసుకోవాలి : కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**శ్రీరంగాపూర్ డిసెంబర్ 15 జనం సాక్షి.**
పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసేటప్పుడు బ్యాలెట్ పేపర్లను ఆర్వోలు తప్పని సరిగా తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మూడో విడత గ్రామ పంచా యతీ ఎన్నికలు ఈనెల 17వ తేదీన పానుగల్, శ్రీరంగాపూర్, విపనగండ్ల, పెబ్బేరు, చిన్నంబావి మండలాల్లో నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ పానగల్, శ్రీరంగాపూర్, పెబ్బేరు మండలాల్లో పర్యటించారు. పానగల్ ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు మల్లయ్య బట్టు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య ఆర్వో లతో సమావే శమై పలు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మా ట్లాడుతూ పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసేటప్పుడు బ్యాలెట్ పేపర్లను ఆర్వోలు తప్పనిసరిగా తనిఖీ చేయాలని సూచించారు. పోటీలో ఉన్న అభ్యర్థుల గుర్తులు అన్ని ఉన్నాయో లేదో చెక్ చేసిన తర్వాతే సిబ్బందికి పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ బయట అతికించే ఫారం 9 వివరాలు సక్రమంగా రాసి అతికించాలన్నారు. ఈ రెండు విషయాల్లో ఎటువంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఏమైనా పొరపాట్లు జరిగితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాగ్రత్తగా పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే ఉన్నతాధి, కారులని అడిగి నివృత్తి చేసుకోవాలని, అంతేగాని పొరపాట్లకు మాత్రం తావు ఇవ్వొద్దని సూచిం చారు. కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించే సమయ ంలో అభ్యర్థిని లేదా వారి ఏజెంట్ను మాత్రమే అనుమతించాలని, వారితో ఎలాంటి మొబైల్ ఫోన్ ను అనుమతించడానికి వీల్లేదని తెలియజేశారు.

**పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ స్థలాల పరిశీలన**

పానగల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని సర్వవర్గ కమ్యూనిటీ హాల్, పెబ్బేరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవ రణల్లో మంగళవారం పోలింగ్ సామాగ్రి డిస్ట్రి బ్యూషన్ కొరకు చేయనున్న ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి గందరగోళం లేకుండా పోలింగ్ సామాగ్రి పంపిణీకి ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బృం దాలు, గ్రామ పంచాయతీల వివరాలతో రూట్ల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశిం చారు. సిబ్బంది సంఖ్యకు అనుగుణంగా టెంట్లు, భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఒంటిగ ంట కల్లా సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు బయలు దేరి వెళ్లే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. మూడో విడతలో పోలింగ్ జరగనున్న ఐదు మండ లాల్లో డిసెంబర్ 15వ తేదీ సాయంత్రం 5 గంట ల నుంచి ఎలాంటి ప్రచారం కానీ, ఓటర్ స్లిప్పుల పంపిణీ కానీ చేయడం జరగవద్దన్నారు. ఈ రెండు రోజుల్లో మద్యం, ధన ప్రభావం కనిపించ కుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ పరిశీలన**

పానగల్, శ్రీరంగాపూర్, పెబ్బేర్ మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో కొనసా గుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల పోలింగ్ పూర్తిగా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫారం 14 దరఖాస్తు చేసుకున్న వారందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా సిబ్బంది సహకరించాలని సూచించారు. ఎన్నికల విధుల అపాయింట్మెంట్ ఆర్డర్ కాపీ, (వోటర్ ఐడీ) లేదా మరో గుర్తింపు కార్డు జిరాక్స్ తనిఖీ చేయాలన్నారు. ఓటు వేసిన వారిని ఓటర్ లిస్ట్‌లో నమోదు చేయాలని సూచిం చారు. ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఆయా మండలాల తహసిల్దార్లు రాజు, ఎంపీడీఓ రవి నారాయణ , ఎంపీఓ రాజు, ఆర్ఐ రాధాకృష్ణ, తదితరులు కలెక్టర్ ఉన్నారు.

## దేశంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనుకున్నాను కానీ : డి.దుర్గ భవాని

**- ఓటు హక్కును గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి**
**- మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ గ్రామ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు**
**- అండగా నిలిచిన జనం సాక్షి దినపత్రికు ధన్యవాదాలు**



**వీపనగండ్ల, డిసెంబర్ 15 (జనం సాక్షి)**
ఈనెల 17వ తేదీన జరగబోయే వీపనగండ్ల గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో బరిలో ఉండి మంత్రి జూపల్లి కృష్ణారావు,జూపల్లి అరుణ్ ల మాట పైన గౌరవంతో పోటీ నుండి తప్పుకున్న డి.దుర్గ భవాని మాట్లాడుతూ దేశంలోని వీపనగండ్ల గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని కంకణం కట్టుకున్నానని కానీ అనుకోకుండా జరిగిన అనివార్య సంఘటనల కారణంగా పోటీ నుండి తప్పుకున్నట్లు తెలిపారు. సర్పంచ్‌గా గెలిస్తే గ్రామాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు, జూపల్లి అరుణ్‌ల సహకారంతో దేశంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా నిలబెట్టాలని అనుకున్నట్లు తెలిపారు. గ్రామ ంలో ఉన్న డ్రైనేజీ సమస్య, యువతి యువకులకు ససాంకేతిక పరిజ్ఞానం అందించడానికి శిక్షణ,పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే డిగ్రీ, పీజీ విద్యార్థులకు గ్రంథాలయంలో పుస్తకాలు ఏర్పాటు చేయాలనుకున్నానని, గ్రామంలో ప్రతి ఒక్కరూ చదువుకునే విధంగా నిపుణులతో శిక్షణ ఇప్పించాలని, క్రీడాకా రులకు మంత్రి జూపల్లి కృష్ణారావుతో సహకారంతో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసుకునే విధంగా ప్రయత్నం చేయాలని లక్ష్యంతో సర్పంచ్ అభ్యర్థిగా ఉండాలని ఉద్దేశంతో వచ్చానని కానీ గ్రామ ప్రజలకు, గ్రామానికి సేవ చేసే అవకాశం లేకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు. కానీ భవిష్యత్తులో గ్రామ అభివృద్ధి కోసం నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. విద్య, వైద్యం ప్రజలకు నాణ్యమైనవిగా ఇచ్చినట్లు అయితే ఆ గ్రా మం అన్ని విధాల అభివృద్ధి చెందినట్లు అని అన్నారు. గ్రామ ప్రజలు, జీవనోపాధికై ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన వీపనగండ్ల గ్రామ ప్రజలు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును బాధ్యతాయుతంగా,న్యాయంగా, నిజా యితీగా వినియోగించుకోవాలని అన్నారు. గ్రామ అభివృద్ధికి ఉపయోగపడే సర్పంచ్ అభ్యర్థికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా మహిళలు స్వయం ప్రత్తిపత్తితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి



**జడ్చర్ల, డిసెంబర్ 15 (జనంసాక్షి):** మండల పరిధిలోని గంగాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఇరు ముడి కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. దాదాపు 36 మంది అయ్యప్ప స్వాములు ఇరుముడి ధరించి శబరిమల యాత్రకు తరలి వెళ్లారు. జడ్చర్ల పట్టణా నికి చెందిన జగదీశ్వర్ రెడ్డి స్వామి సన్నిధానం అయ్యప్ప స్వాములు సోమ వారం గంగాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఇరుముడి ధరించి శబరి యాత్రకు తరలి వెళ్లారు. ఇరుముడి కార్యక్రమానికి బిఆ ర్ఎస్ సీనియర్ నాయకులు చించోడు అభిమన్యు రెడ్డి హాజరై ముందుగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి, శబరి యాత్రకు వెళ్తున్న అయ్యప్ప స్వాములకు శుభాకాంక్షలు తెలిపారు. కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి, నందకిషోర్ గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ కమిషనర్‌గా ట్రైనీ కలెక్టర్

**మక్తల్, డిసెంబర్ 15 (జనంసాక్షి)**
మఖ్తల్ పట్టణ పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్‌గా ట్రైనీ కలెక్టర్ కె. ప్రణయ్ కుమార్ ఈ నెల 15 వ తేదీ నుండి జనవరి 5వ తేదీ వరకు సోమవారం అధికారికంగా విధులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మఖ్తల్ పట్టణంలో పారిశుధ్య నిర్వహణ, మౌలిక వసతుల పర్యవేక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. మూడు వారాల వ్యవధిలో పట్టణ పరిపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పట్టణ అభివృద్ధి కార్యక్రమాలలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.


## పోగుట్టుకున్న చరవాణిలను బాధితులకు అందజేత



**మల్దకల్ డిసెంబర్ 15 (జనంసాక్షి)**
మండలంలోనిఆయా గ్రామాలకు చెందిన బోయ హనుమంతు, నేతువానిపల్లి గ్రామానికి చెందిన గౌళ రమేష్, మద్దెలబండ గ్రామాలకు సంబంధించిన సెల్ ఫోన్ లు కొన్ని నెలలక్రితం చోరికి గురయ్యాయి.మల్దకల్ పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ చేశారు. మల్దకల్ ఎస్సైనందీకర్ కేసును దర్యాప్తు చేపట్టి కానిస్టేబుల్ విజయరాజు ద్వారా సిగ్నల్ ను ట్రెస్ చేయించి సెల్ ఫోన్ లను రికవరీ చేయించి బాధితులకు సోమవారం అందజేశారు. ఇందుకు బాధితులు ఎస్సై.నందీకర్, కానిస్టేబుల్ విజయరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## గెలుపొందిన బిజెపి అభ్యర్థులను సన్మానించిన బంగ్లాలక్ష్మికాంత్ రెడ్డి

**అమరచింత, డిసెంబర్ 15 (జనం సాక్షి)**
మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎలక్షన్లో బిజెపి మొదటిసారిగా బరిలోకి దిగి రెండు సర్పంచులు ఐదు ఉపసర్పంచులు 21 వార్డ్ మెంబర్లను కైవసం చేసుకోవడంతో అమరచింత మండల శాఖను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అభినందించారు. మండల లో అందరూ ఎడ్యుకేషన్ చేసి నాయకత్వ లక్షణాలు కలిగి ఉన్నవాళ్లు ఉండడం గర్వంగా ఉంది. మండల అధ్యక్షురాలు మంగ లావణ్య మండల ంలోని ఎన్నికైన మండల కమిటీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు వినోద్, సురేందర్ రెడ్డి, ధర్మపురం శ్రీను, ఉపాధ్యక్షులు భీమ్ సేన్, ఒగ్గు వెంకటేష్, కోశాధికారి సాంబారీ సత్య నారాయణను సన్మానిస్తూ అభినందించారు. అదేవిధంగా గ్రామ సర్పంచు లుగా ఎన్నికైన మల్లారెడ్డి కృష్ణా నాయక్ కుమ్మరి నరసింహతో పాటు ఉప సర్పంచ్ లుగా ఎన్నికైన భాజాప నేతలను వార్డ్ మెంబర్లుగా ఎన్నికైన కూర్మా నాయక్, రమ్య రోజా, ప్రశాంత్ ,వారిని బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి స్వాగత్ నరసింహ తిరుమల నరసింహ నాగిరెడ్డి నాగరాజు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## సర్పంచ్, వార్డుమెంబర్లను సన్మానించిన ఎమ్మెల్యే

**మల్దకల్ డిసెంబర్ 15 (జనంసాక్షి) :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం మండలపరిధిలోని అమరవాయి గ్రామంలో సర్పంచ్ ఎన్నికలలో తూమ్ కృష్ణారెడ్డి సర్పంచ్‌గా గెలుపొందారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సర్పంచిగా గెలుపొందిన వారికి వారికి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ సర్పంచ్ గ్రామానికి ప్రథమ పౌరుడు మీపై ప్రజలు నమ్మకంతో మిమ్మల్ని గెలిపించడం జరిగింది.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉన్న గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.సర్పంచ్ మాట్లాడుతూనా పై నమ్మకం ఉంచినన్ను ఆశీర్వదించడం ప్రజలకు నాకు అభివృద్ధి కోసం సర్పంచ్ అవకాశం ఇచ్చిన నా గెలుపు కోసం కృషి చేసి ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలుపుతూ గ్రామానికి అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్ పల్లిలో బిజెపి తొలి బోణీ

**- సర్పంచ్‌తో సహా 4 వార్డులు కివసం**

**నారాయణపేట డిసెంబర్ 15(జనం సాక్షి):** నారాయణపేట మండలం బోయిన్ పల్లి లో పంచాయితీ ఏర్పడి నప్పటి నుంచి ఇంతవరకు బిజెపి ప్రాతినిధ్యం వహించలేదు.ఆదివారం జరిగిన పంచాయితీ ఎన్నికల్లో తొలిసారి బిజెపి సర్పంచ్‌తో పాటు 8 వార్డులకు గాను 4 వార్డు సభ్యులను గెలుచుకుని తోలిబోని కొట్టింది. సర్పంచ్‌గా వెంకటేష్,ఉప సర్పంచ్‌గా కే.సూర్య వార్డు సభ్యులు ఎన్నికయ్యారు. తోలిబొని కొట్టిన సర్పంచ్, ఉప సర్పంచ్ సభ్యులను గెలుపు కోసం కృషి చేసిన నాయకులను జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్,లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజి తదితర జిల్లా నాయకులు అభినందించారు.



## కొమురవెల్లిలో పాడి గేదె దొంగతనం

**కొమురవెల్లి, డిసెంబర్ 15 (జనం సాక్షి):** కొమురవెల్లి గ్రామానికి చెందిన పాశం బాల నరసయ్య తండ్రి నరసయ్యకు చెందిన పాడి గేదెను అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని దుండగులు అపహరించారు. ఉదయం గేదె కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. ఈ ఘటనపై బాధితుడు కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అపహరించబడిన పాడి గేదె విలువ సుమారుగా లక్ష రూపాయలు ఉంటుందని బాధితుడు తెలిపారు. దొంగలను వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని బాధితుడు కోరారు.

## మక్తల్ మున్సిపల్ తాత్కాలిక కమిషనర్‌గా ట్రైనీ కలెక్టర్ ప్రణయ్

**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 15(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్‌గా ట్రైనీ కలెక్టర్ కే. ప్రణయ్ కుమార్ ను మూడు వారాల కాలపరిమితికి గాను నేడు అధికారికంగా విధులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మఖ్తల్ పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక వసతుల పర్యవేక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.మూడు వారాల వ్యవధిలో పట్టణ పరిపాలనను సమర్థవంతంగా నిర్వ హిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఆయనకు శుభా కాంక్షలు తెలియజేస్తూ, పట్ట ణ అభివృద్ధి కార్యక్రమాలలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.



ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు

# పోలీస్ బందోబస్త్ ఏర్పాటు

## గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 15 (జనం సాక్షి)** జిల్లాలో మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికలు ఎర్రవల్లి,ఇటిక్యాల,మనోపాడ్, ఉండవెల్లి, అలంపూర్ మండలాల్లో ఈనెల 17న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు జరగనున్న నేపథ్యంలో ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు.



మూడో విడత ఎన్నికల నేపథ్యంలో 163 బిఎన్ఎస్ ఎస్ అమల్లో ఉన్నందున ఎన్నికల కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకన్నా ఎక్కువ వ్యక్తులు గుంపులుగా గుమికూడరాదనీ,పోలింగ్‌కు ముందు నుండి అనగా సోమవారం సాయంత్రం 5:00 గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు, సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుందనీ, ఈ సమయంలో ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ వినియోగం, ర్యాలీలు, బైక్ ర్యాలీలు పూర్తిగా నిషేధం అని, పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపల,ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్లే మార్గంలో లేదా దానికి సంబంధించిన వీధుల్లో ఎలాంటి ప్రచారం, అడ్డంకులు, ఉద్రేకం లేదా ప్రలోభాలను సృష్టించకూడదనీ, ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రంలోకి వచ్చే వారికి ఓటర్ క్రమ సంఖ్య వార్డు నెంబరు రాసి ఇచ్చేవారు పోలింగ్ కేంద్రం నుండి 200 మీటర్ల దూరం లోపల ఎలాంటి బూత్‌లను ఏర్పాటు చేయడానికి అనుమతి లేదనీ, అభ్యర్థికి లేదా వారి పక్షాన ఒక్క టేబుల్ ను మాత్రమే వేసుకొనుటకు 200 మీటర్ల పరిధికి వెలుపల ఏర్పాటు చేయాలని ,బూత్‌ను టెంట్లు లేదా ఇతర మార్గాల ద్వారా మూసివేయడానికి వీలులేదనీ,బూత్‌ల ఏర్పాటుకు సంబంధించి రిటర్నింగ్ అధికారికి లిఖితపూర్వకంగా తెలియజేయాలి, స్థానిక అధికారుల నుండి లిఖితపూర్వక అనుమతి తప్పనిసరిగా పొందాలనీ, ఓటు వేయడానికి బూత్ లోకి వచ్చే వారికి ఇచ్చే చీటీలో వర్డ్ నెంబర్, ఓటరు క్రమ సంఖ్యను రాసి ఇచ్చే చీటీలపై అభ్యర్థి పేరు లేదా గుర్తు లేదా రాజకీయ పార్టీ పేరు ఉండకూడదనీ, కేవలం తెల్ల కాగితంపై మాత్రమే రాసి ముద్రించాలనీ, పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధి లోపల ఫోన్లు,కార్డ్‌లెస్ ఫోన్‌లు, వైర్‌లెస్ సెట్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించడానికి లేదా తమ వద్ద ఉంచుకోవడానికి అనుమతి లేదనీ,ఎన్నికల భద్రత దృష్ట్యా,మద్యం దుకాణాలు డిసెంబర్ 15వ తేదీ సాయంత్రం 05:00 గంటల నుండి 18వ తేదీ ఉదయం 10:00 వరకు పూర్తిగా మూసి ఉంచవలెను. ఎవరైనా మద్యం అక్రమంగా రవాణా చేసినా,నిల్వ చేసినా లేదా తమ వద్ద ఉంచుకున్నా ,వారిపై కేసులు నమోదు చేయబడుతుందనీ,ఓటర్లు పోలింగ్ కేంద్రం లోపలికి గుర్తింపు కార్డ్ మాత్రమే అనుమతించబడుతుందనీ,

పోలింగ్ కేంద్రంలోకి సిరా,వాటర్ బాటిళ్లు, కత్తులు లేదా భద్రతా సిబ్బంది అనుమానించే ఇతర ఎలాంటి వస్తువులను కూడా తమ వెంట తీసుకురావడానికి అనుమతి లేదనీ, పోలింగ్ పూర్తయ్యే వరకు పోలింగ్ కేంద్రాల పరిసరాలలో స్థానికేతరులు లేదా బయటి వ్యక్తులు ఎవరూ ఉండరాదనీ, ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్న వెంటనే, ఎక్కడా గుమిగూడకుండా వెంటనే తమ నివాసాలకు తిరిగి వెళ్లాలనీ,పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు లేదా ప్రదర్శనలు నిర్వహించడానికి అనుమతి లేదనీ ,నిషేధాన్ని ఉల్లంఘించి ఎవరైనా ర్యాలీలు నిర్వహించినట్లయితే, వారిపై ఎం సి సి ఉల్లంఘన కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందనీ,ఎన్నికలు స్వచ్ఛంగా, ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు కోరారు.

## గ్రామపంచాయతీల కొరకు నిరంతరం కృషి చేయండి

**- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంతి కుమార్**

**ఉర్కొండ డిసెంబర్ 14, ( జనం సాక్షి )** గ్రామాల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంతి కుమార్ అన్నారు. ఉరుకొండ మండలంలోని పలు గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లను, వార్డు సభ్యులను ఓబిసి జిల్లా అధ్యక్షులు నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండలంలోని ఉర్కొండపేట, నర్సంపల్లి, ఇప్పపాడు, మాదారం ,బొమ్మరాజు పల్లి గ్రామాలలో వార్డ్ మెంబర్లుగా గెలిచిన సర్పంచులుగా పోటీ చేసిన వారిని గెలిసిన వారు మర్యాదపూర్వకంగా శాంతి కుమార్ ని కలవడం జరిగింది జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో నీపై నమ్మకం తొ గెలిపించిన గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సందర్భంగా తెలియజేశారు. నరేంద్ర మోడీ గ్రామ పంచాయతీలకు ఇస్తున్న నిధుల గురించి వివరించి గ్రామ అభివృద్ధికి పాటుపడే విధంగా పనిచేయాలని. మోడీ సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి కార్మిక సంఘం నాయకులు చెరుకు మనికంట, తాడెం చిన్న మండల నాయకులు, బీజేవైఎం, వివిధ మార్చాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జాజాపూర్‌లో కూటమి ఘన విజయం

## సర్పంచ్ తో సహా 11 వార్డు లు కైవసం

**నారాయణపేట డిసెంబర్ 15(జనం సాక్షి):** నారాయణపేట మండలం లో అత్యంత ప్రతిష్టా త్మకంగా జరిగే పంచాయితీ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ కూటమి ఘన విజయం సాధించింది. గ్రామంలో మాజీ సర్పంచ్ జగన్ మో హన్ రెడ్డి వర్గానికి వ్యతిరేకంగా ప్రతి పంచాయితీ ఎన్నికల్లో కూటమి పోటీలో దిగుతుంది.గత ఎన్నికల్లోను మోహన్ రెడ్డి కూటమి మధ్య పోటీ జరిగిన ఎన్నికలో మోహన్ రెడ్డి వర్గం విజయం సాధించింది. కానీ ఈ సారి ఆదివారం జరిగిన ఎన్నికలో కూటమి మోహన్ రెడ్డి వర్గం పై ఘన విజయం సాధించింది. ఏకంగా సర్పంచ్ అభ్యర్థి కే.సంగీత ఏకంగా ఎప్పుడు లేని 903 ఓట్ల మెజా రిటీతో గెలుపొందారు. అలాగే 12 వార్డుల్లో కూట మి ఏకంగా 11 వార్డులకు గెలుచుకోవడం విశేషం. వార్డు సభ్యులుగా జావిద్,రత్నమ్మ, అరుణ, శిరీష,సాయిలుగౌడ్,కుమ్మరి లక్ష్మన్న,శేఽ.లక్ష్మి, రాజమణి,జి.శ్రీధర్ రెడ్డి,కే.రవికుమార్, కుర్వా లింగప్ప విజయం సాధించారు. కాగా ఉప సర్పంచ్ గా కుమ్మరి లక్ష్మన్న ను ఎన్నుకున్నారు.





# పక్షపాతం ఉన్నాడో ప్రజా నాయకుడు కాలేడు

ఎన్నికైన ప్రజాప్రతినిధులను అవమానిస్తే....ప్రజలే అంతు చూస్తారు

బలిదుపల్లిని చెక్ డ్యాంల ద్వారా సస్యశ్యామలం చేశాం

వేణు యాదవ్ గెలిస్తే గ్రామ ప్రతిష్ఠ పెరుగుతుంది

మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి







**వనపర్తి బ్యూరో డిసెంబర్ 15 జనం సాక్షి**
పక్షపాతం ఉన్నాడో ప్రజా నాయకుడు కాలేడని, ఎన్నికైన ప్రజాప్రతినిధులను అవమానిస్తే,ప్రజలే అంతు చూస్తారని,మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మూడో విడత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా అడ్డాకల్ మండలం బలీదుపల్లి, కమ్మునూర్, చిన్న మునుగాల్ చెడు,పెద్ద మునగాల్ చెడు,పొన్నకల్ గ్రామాల అభ్యర్థులు వేణు యాదవ్, మునగాల.లక్ష్మీ, పాలెం.శ్రీనివాసులు, ఎం.వెంకటేష్, మహమూద్ గార్ల తరపున విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు అధికారం చేజిక్కించుకోవడానికి భూమి, ఆకాశం తెచ్చి మీ ముందు పెడతాం అని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను నానాగోస పెడుతున్నారని విమర్శించారు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో గ్రామ అభివృద్ధి కుంటుపడిందని రైతులకు సాగు తాగు నీరు, కరెంట్,ధాన్యానికి బోనస్ లేక రైతులు అప్పుల పాలయినారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలను పట్టణాలతో సమానంగా అభివృద్ధి చేసిన ఘనత కె.సి.ఆర్ గారిది అని పల్లెలలో పరిశు భ్రత,పచ్చదనం కోసం 10లక్షల రూపాయలతో ట్రాక్టర్ ట్రాలీ ట్యాంకర్ ఏర్పాటు చేసి పారిశుధ్ధ కార్మికులను నియమించి మొక్కలు నాటి వైకుంఠ ధామాలు నిర్మించి అభివృద్ధికి తోడ్పడినారని నేడు ట్రాక్టర్లలో డీజిల్ పోయించే దిక్కు లేక గ్రామాలు దుర్గంధంగా తయారైనాయని అని అన్నారు. తెలంగాణ ప్రతిష్ఠ పెంచిన కె.సి.ఆర్ సంక్షేమ పథకాలు.దేశంలోనే కె.సి.ఆర్ రైతు బంధు,మిషన్ భగీరథ, కె.సి.ఆర్ కిట్లు,కంటి వెలుగు,24గంటల కరెంట్ పథకాలు అమలు చేసి దేశంలోనే చరిత్ర సృష్టించారని కొనియాడారు. సంక్షేమ పథకాలకు కత్తెర వేసిన కాంగ్రెస్ పార్టీని నిలదీయాలి. ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను మహిళలకు 2500,వృద్ధులకు 4000,వికలాంగులకు 6000,రైతు కూలీలకు రైతు భరోసా,ఆటో కార్మికులకు 12000,కళ్యాణ లక్ష్మీ ద్వారా తులం బంగారం, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు విద్యార్థులకు విద్యా బరోసా, విద్యార్థినులకు స్కూటీలు, ధాన్యానికి బోనస్, గ్యాస్ సబ్సిడీ, రైతులకు రైతు బీమా, రైతు భరోసా రైతు రుణ మాఫీ ఎక్కడని నిలదీయాలని పిలుపునిచ్చారు. బి.ఆర్.ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓట్లు వేస్తే కె.సి.ఆర్ గారికి వేసినట్లే అని ఆయన అన్నారు. బలీదుపల్లె అభ్యర్థి వేణు యాదవ్ ఉన్నత విద్యావంతుడని, ఉద్యమకారుడని, నీతి నిజాయితీ కలిగిన ప్రజాసేవకుడని ఆయనను గెలిపిస్తే గ్రామ ప్రతిష్ఠ పెరుగుతుంది అని అదేవిధంగా ఊరు పేరునే ఇంటి పేరుగా మార్చుకొన్న పొన్నకల్.మహమూద్ ఉద్యమకారుడు అని ఉరికి సేవ చేసే వ్యక్తిని సర్పంచిగా గెలిపించాలని కోరారు. కె.సి.ఆర్ సుపరిపాలన మళ్ళీ రావాలంటే బి.ఆర్.ఎస్ పార్టీనీ గెలిపించాలని పిలుపునిచ్చారు. స్కీములు లేని స్కాం కాంగ్రెస్ పార్టీని ఓడించండి.మాజీ ఎమ్మెల్యే ఆలా.వెంకటేశ్వర రెడ్డి పొన్నకల్ బుగ్గ కాలువ కోసం నిరంజన్ రెడ్డి సహకారంతో 100కోట్లతో ఘనపూర్ నుండి కాలువ తెచ్చి నీళ్లు ఇచ్చామని, ఇప్పుడు జీవనదిగా ఉండి రైతులు సుభిక్షంగా ఉన్నారని అన్నారు. ఊరు, ఊరులో చెక్ డ్యాంలు కట్టి 12చెరువులు నింపాము అని అన్నారు. సంక్షేమ పథకాల ద్వారా బకాయి పడ్డ రూపాయలను ఇచ్చి ఓట్లు అడగాలని కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. మాజీ జడ్పిటిసి ర ఘుపతి రెడ్డి,మాజీ జడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎం.పి.పి దయాకర్,నాయకులు దామోదర్ రెడ్డి,శ్రీధర్, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ ,మాజీ గౌరెల పెంపుకం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,ఉంగ్లం. తిరుమల్,వేణు గోపాల్, బండారు.కృష్ణ,గులాం ఖాదర్ ఖాన్,ప్రేమ్ నాథ్ రెడ్డి, బొబ్బిలి.ప్రేమ్ కుమార్, సుధాకర్, వెంకటేష్ గౌడ్, స్టార్.రహీమ్,ఇమ్రాన్,జోహెబ్ హుస్సేన్, అరీఫ్,డాక్టర్.డ్యానియల్,పెద్దముక్కుల.రవి, నందిమల్ల.సుబ్బు,మంద.రాము, సూర్యవంశం.మునికుమార్ అనపటి.రాము, గ్రీన్ యార్డ్స్ యూసఫ్,అలీమ్, నవాజ్,తదితరులు పాల్గొన్నారు.



# కోయిల్దిన్నె నూతన సర్పంచును అభినందించిన ఎమ్మెల్సీ చల్లా, ఎమ్మెల్యే విజయుడు

**మానవపాడు, డిసెంబర్ 15 (జనం సాక్షి) :** అలంపూర్ నియోజకవర్గం పరిధిలో.. కోయిల్దిన్నె గ్రామ నూతన సర్పంచ్‌గా గోకారి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పూలమాల శాలువాతో సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

# నారాయణపేటలో శాఖాహార ర్యాలీ



**నారాయణపేట డిసెంబర్ 15 (జనం సాక్షి):**
ప్రతి మనిషి యొక్క ఆహారం శాఖాహారం మాత్రమే అని మాంసం ఎట్టి పరిస్థితులను తినరాదని ధ్యాన శాకాహార ప్రచార నిర్వాహకులు మారం శివప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, బంగ్లా ఆంజనేయరెడ్డి అన్నారు. శాఖాహార జగత్తు కొరకు ధ్యాన జగత్తు కొరకు పిరమిడ్ జగత్ కొరకు పత్రీజీ చేసిన సేవలకు ప్రతిఫలంగా ప్రతి పిరమిడ్ మాస్టర్ ఆయన ఆశయాలను ఆచరించాలని వారు సూచించారు. సోమవారం నారాయణపేట పట్టణంలో పిరమిడ్ సొసైటీ ఆధ్వర్యంలో పురవీధుల గుండా శాకాహార ర్యాలీని నిర్వహించారు. మాంసాహారం వద్దు శాకాహారమే ముద్దు, మాంసాహారం పాపాహారం, ఆకులు తినే మేకలు కొండలు ఎక్కుతుంటే మాంసం తిని మనిషి రోగాలతో మంచం ఎక్కుతున్నాడని నినాదాలు చేస్తూ ఈ ర్యాలీలో తమ అనుభవాలను వివరించారు. మానవుడి యొక్క శరీర నిర్మాణము చేరిన కోశ వ్యవస్థ దంత నిర్మాణము కేవలము శాకాహారం భుజించడానికి మాత్రమే అనువుగా ఉన్నదని వారు అన్నారు. మాంసం తింటే జీర్ణం కావడానికి 72 గంటలు పడుతుందని, శాఖాహారం కేవలం 6 గంటల్లో జీర్ణం అవుతుందని వారు అన్నారు. ర్యాలీ అనంతరం పట్టణంలోని శ్రీపాద వల్లభ మెరుక్కొవా పిరమిడ్ ధ్యాన కేంద్రంలో సచ్చేన సాంగత్య ఆత్మ జ్ఞాన సందేశ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్లు సరిత,సుప్రజా, నాగరత్న,జ్యోతి,లావణ్య, శైలజ, వందన, సుజాత లక్ష్మి చంద్రకాంత్ జయంత్, ప్రవీణ్, నరేష్, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత ఎన్నికలు హోరాహోరీ

మండలంలో గెలిచిన సర్పంచులు వీరే

ముగ్గురు సర్పంచులు ఏకగ్రీవం

**చిన్నశంకరంపేట డిసెంబర్15 (జనం సాక్షి)**
గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో విడతలో భాగంగా ఆదివారం చిన్నశంకరం పేట మండలంలో ఎన్నికలు నిర్వహించారు. మండల పరిధిలోని 28 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. గ్రామాల ప్రజలు ఉదయం నుండే వారి వారి ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. మధ్యాహ్నం 1 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. అనంతరం ఓట్ల లెక్కింపు జరిగింది. 31 గ్రామ పంచాయతీలు ఉండగా మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీం అయ్యాయి. చిన్నశంకరంపేట మొత్తం 31 గ్రామ పంచాయతీల్లో గెలిచిన సర్పంచ్లు వీరే..

1. అంబాజీపేట్ సుంకరి సవిత (కాంగ్రెస్)
2. భాగిర్తిపల్లి సుక్క సావిత్రి (బిఆర్ఎస్)
3. చందంపేట్ నాయిని ప్రవీణ్ కుమార్ (బిఆర్ఎస్), 4. చందాపూర్ చెన్నగౌని కృష్ణ గౌడ్ (బిఆర్ఎస్), 5. చెన్నాయిపల్లి బత్తురాజ్ భూమయ్య (బిఆర్ఎస్)
6. ధరిపల్లి వీరయ్య గారి మానస (బిఆర్ఎస్), 7. ఎర్రకుంట తండా ధనావత్ మంజుల (బిఆర్ఎస్), 8. గజగట్లపల్లి బండారి భూషణం (బిఆర్ఎస్), 9. గవ్వలపల్లి భూపాల సిద్దిరాములు (బిఆర్ఎస్), 10. లిగ్వలపల్లి తాండ (ఏకగ్రీవం బిఆర్ఎస్)లి బానోత్ అనసూయ, 11. జంగరాయి ఆవుల గోపాల్ రెడ్డి (కాంగ్రెస్), 12. కామారం గడ్డం సుజాత (కాంగ్రెస్), 13. కామారం తండా హలావత్ మోహన్ నాయక్ (కాంగ్రెస్), 14. ఖాజాపూర్ మన్నె బాలస్వామి (బిఆర్ఎస్).
15. ఖాజాపూర్ తండా ధనావత్ ప్రియానాయక్ (ఇండిపెండెంట్), 16. కొరివిపల్లి పుల్ల కాంతారావు (కాంగ్రెస్),
17. మడూర్ గుడికాడి దివ్యభారతి (బిజెపి),
18. మల్లుపల్లి ఇమ్మడి నరేష్ (బిఆర్ఎస్)
19. మిర్జాపల్లి సంగని సునీత (కాంగ్రెస్)
20. మిర్జాపల్లి తండా మూడావత్ కిషన్ (కాంగ్రెస్), 21. ప్యాటగడ్డ రాతుల లావణ్య (ఇండిపెండెంట్), 22. రామాయపల్లి బాగానోల్ల రేణుక (బిఆర్ఎస్)23. రుద్రారం ఆకుల సంతోషి నవీన్ (కాంగ్రెస్)
24. లింగంగాయిపల్లి (బిఆర్ఎస్)లి కర్నె గంగాధర్ (ఇండిపెండెంట్), 25. శాలిపేట్ బండారి క్యాతమ్మ (కాంగ్రెస్)
26. శంకర్రాజ్ కొండాపూర్ మూడ వినోద (బిఆర్ఎస్), 27. శంకరంపేట్ (ఆర్) కంజర్ల చంద్రశేఖర్ (ఇండిపెండెంట్)
28. సూరారం చిలుక నాగరాజు (బిఆర్ఎస్), 29. టీ మాందాపూర్ భీమరి రాణి (కాంగ్రెస్), 30. లిటీ మాందాపూర్ తండా (ఏకగ్రీవం)లి ముడావత్ అశోక్ (కాంగ్రెస్), 31. వెంకట్రావుపల్లి ఉల్లి నక్క మల్లేష్ (బిఆర్ఎస్)

# భారీ ర్యాలీతో.. ప్రచారం

**వీపనగండ్ల, డిసెంబర్ 15 (జనం సాక్షి):**



ఈనెల 17వ తేదీన జరగనున్న గ్రామపంచాయతీ మూడో విడత సర్పంచ్ ఎన్నికలలో వీపనగండ్ల గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మీసాల పార్వతమ్మ పోటీల్లో ఉన్నారు. సోమవారం భారీ ర్యాలీతో వీధులలో తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు సమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మీసాల పార్వతమ్మ విజయం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభ్యర్థి గెలుపు అవకాశాలలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అభ్యర్థి ప్రకటించినప్పటి నుండి గ్రామ, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభ్యర్థి విజయం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు.ఈ భారీ ర్యాలీలోకాంగ్రెస్ మహిళ మండలి అధ్యక్షురాలు సుకన్య, స్వప్న రవీందర్ రెడ్డి, మాధవి గోపి,ముదిగొండ గోపి, గ్రామ పార్టీ అధ్యక్షుడు నక్క విష్ణు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, కావలి మహేష్,డిజె శివ, మాందాపురం రాజు,వైయస్ వెంకటయ్య,బాలు,ఎల్లయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు తప్పకుండా పాటించాలి

- ఎస్సై రవి గౌడ్

**నిజాంపేట్ డిసెంబర్ 15 (జనం సాక్షి)**

పంచాయతీ ఎన్నికల నిబంధనలు తప్పకుండా పాటించాలని నిజాంపేట్ ఎస్సై రవి గౌడ్ పేర్కొన్నారు. ఈనెల 17న పంచాయతీ ఎన్నికలు ఉన్నందున 15 (సోమవారం) సాయంత్రం 5 గంటల నుండి తేది: 17.12.2023 (బుధవారం) రాత్రి 12 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. అని ఎస్సై రవి గౌడ్ అన్నారు కావున నలుగురు కంటే ఎక్కువ మంది ఒక చోట గుమిగూడటం గానీ, తిరగటం గానీ నిషేదం పోలింగ్ కు 44 గంటల ముందు నుండే ప్రతీ ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలి, పోస్టర్స్, గుర్తు కండు వాలతో ప్రచారం చేస్తే కేసు లు నమోదు అవుతాయి, గ్రామంలో ఎవరైనా తాగి న్యూసెన్స్ చేసిన , ఇతరులకు ఇబ్బంది కలిగించిన తాట తీస్తాం, పోలింగ్ రోజు ఎవరైనా తాగి పోలింగ్ బూతు లోకి వచ్చిన, ఆటంకాన్ని కలిగించవద్దు చేసిన ,ఇతరులకు ఇబ్బంది చేస్తే ఎవరైనా ఊరుకునేది లేదు జాగ్రత్త గా ఉండాలి.



## రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవంలో ఎమ్మెల్యే జిఎంఆర్




**జిన్నారం డిసెంబర్ 15 (జనం సాక్షి)** : సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల్ జిన్నారం మున్సిపల్ పరిధిలోని జంగంపేట గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం తృతీయ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలం దరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడవ విడత పోలింగ్ సిబ్బంది కేటాయింపు

**సంగారెడ్డి, డిసెంబర్ 15 ( జనం సాక్షి)**

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మూడవ విడతలో ఎన్నికలు జరిగే మండలాల పోలింగ్ సిబ్బంది తుది ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య, ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి సమక్షంలో సోమవారం నిర్వహించారు. కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో నిబంధనలను అనుసరిస్తూ ర్యాండ మైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఏకగ్రీవం అయిన వాటిని మినహాయిస్తూ, ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న మిగిలిన గ్రామ పంచాయతీలకు సంబంధించి ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించారు. అదేవిధంగా మైక్రో అబ్జర్వర్ల ను ర్యాండమేషన్ ద్వారా కేటాయించారు. ఈ ప్రక్రియలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, మ్యాన్ పవర్ నోడల్ అధికారి, డిఇఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# గాంధీనగర్ గ్రామ సర్పంచ్‌గా జాగిరి లక్ష్మిని గెలిపించాలి

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్**

**హుస్నాబాద్ డిసెంబర్ 15 జనం సాక్షి:**

గాంధీనగర్ గ్రామ సర్పంచ్‌గా జాగిరి లక్ష్మిని గెలిపించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపీపీ గడిపె మల్లేశ్ పిలుపునిచ్చారు. సోమవారం గాంధీనగర్ గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా నిర్వహించిన ఇంటింటా ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ కేంద్రానికి అతి సమీపంలో ఉన్న గాంధీనగర్ గ్రామం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని, గ్రామంలో సీసీ రోడ్లు, మురుగు కాల్వలు సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. గాంధీనగర్ నుంచి నిత్యం రద్దీగా ఉండే తొటపల్లి-అక్కన్నపేటకు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుందని, నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవలి భారీ వర్షాలకు రహదారులు దెబ్బతిన్నప్పటికీ రెండు నెలలు గడుస్తున్నా మరమ్మతులు చేపట్టకపోవడం పాలకులు, అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. గత రెండేళ్లుగా గ్రామ పంచాయతీలకు పాలక వర్గాలు లేకపోవడం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేసి గ్రామాలను అభివృద్ధి పథంలో నిలపాలని గడిపె మల్లేశ్ కోరారు. ఈ నెల 17వ తేదీ బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు జరిగే గాంధీనగర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజల మధ్య ఉండే, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులను సర్పంచ్‌గా, వార్డు సభ్యులుగా గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. నూతనంగా గెలిచే పాలకవర్గం సభ్యులు పార్టీలకు అతీతంగా ప్రజల సేవకు అంకితభావంతో పనిచేస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జాగిరి లక్ష్మికి ఫుట్‌బాల్ గుర్తుపై, 2వ వార్డు సభ్యుడిగా పోటీ చేస్తున్న పొదిల కుమారస్వామికి గ్యాస్ పొయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గడిపె మల్లేశ్ ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి జాగిరి లక్ష్మి, 2వ వార్డు సభ్యుల అభ్యర్థి పొదిల కుమారస్వామితో పాటు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి, శివరాత్రి మల్లయ్య, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు బిచ్చగాల శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు కాల్వల ఎల్లయ్య, మహిళా సమాఖ్య నాయకురాళ్లు రాయిల్ల శోభ, దొంతరవేని రాజవ్వ, దొంతరవేని రజిత, పొదిల సంపత్, పొదిల శ్రీనివాస్, జాగిరి సాయి నవీన్ తదితరులు పాల్గొని ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.



# పటాన్చెరు నియోజకవర్గంలో 13 జిహెచ్ఎంసి డివిజన్లు చేయవచ్చు

**బొల్లారం డివిజన్లో శేర్లింగంపల్లిలో జోన్‌లో కలపాలి ఎమ్మెల్సీ అంజిరెడ్డి**





**జిన్నారం డిసెంబర్ 15 (జనం సాక్షి)**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల్ బొల్లారం మున్సిపాలిటీని జిహెచ్ఎంసీ డివిజన్‌గా ఏర్పాటు చేసి కూకట్‌పల్లి జోన్‌లో కలపడాన్ని నిరసిస్తూ, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, సంగారెడ్డి బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి బొల్లారం బిజెపి పట్టణ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి లు జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్‌కు సోమవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. బొల్లారం డివిజన్‌ను శేరిలింగంపల్లి జోన్‌లో కలపాలని వారు ఈ సందర్భంగా కోరారు. పరిపాలనా సౌలభ్యం కోసం, రవాణా సౌకర్యాలు లేకపోవడంతో పాటు, ప్రయాణ దూరాన్ని పరిగణనలోకి తీసుకుని కూకట్ పల్లి జోన్ లో కాకుండా శేరిలింగంపల్లి జోన్‌లో కలపాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్ల సంఖ్యా పరమైన ఆధారంగా అమీన్ పూర్, పటాన్ చెరులో డివిజన్‌లో సంఖ్య పెంచాలని కోరారు. ఓటర్ల జాబితా అనుసరించి, భౌగోళిక స్వరూపం ఆధారంగా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో 13 డివిజన్లు ఏర్పాటు చేయడానికి అవకాశం ఉందని ఆ విజ్ఞాపన పత్రం లో పేర్కొన్నారు. పటాన్ చెరులో 13 డివిజన్లు ఏర్పాటు చేసి, పటాన్ చెరులో జోనల్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## జాతి వైరం మరచి తల్లి ప్రేమను పంచుతున్న "కోతి"

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 15 :**

చేర్యాల మండలంలోని ఆకునూరులో గత ఐదు రోజులుగా కోతి పిల్లిపిల్లను ఎత్తుకొని బిడ్డలా హత్తుకొని ఇండ్ల చుట్టూ తిరుగుతూ తల్లి ప్రేమను పంచుతుంది. కోతిలు పిల్లలను చూస్తే దాడి చేసేందుకు సిద్ధంగా ఉంటాయి. కానీ ఇక్కడ మాత్రం కోతి తన బిడ్డలా చంకన వేసుకొని తిరుగుతుంటే గ్రామస్తులంతా తల్లి ప్రేమ అంటే ఇదేనేమో అనుకుంటున్నారు. ఇలాంటి సంఘటనలు చూసైనా సమాజంలో కొంతవరకైనా మార్పు వస్తుందేమో..! నని ఈ వింత సంఘటన చూసిన ప్రజలు చర్చించుకుంటున్నారు.



## కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే గెలిపించాయి

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర సహాయంతో గ్రామాభివృద్ధికి తోడ్పడాలి**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైలారం పెద్ద సంగప్ప**



**రేగోడు, డిసెంబర్15 (జనంసాక్షి):**

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పం చ్ అభ్యర్థులను గెలిపించాయని మెదక్ జిల్లా రేగోడు మండల పరిధిలోని కొండాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైలారం పెద్ద సంగప్ప పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన నిర్వహించిన మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలో మొత్తం 18 పంచాయతీలకు గాను 15 పంచాయతీల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పం చ్ అభ్యర్థులకు ప్రజలు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించారని అన్నారు. కావున మండలంలోని సర్పంచ్‌లందరూ వైద్య ఆరోగ్య శాఖ, సైన్స్ ఏటెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సహాయంతో పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధికి తోడ్పడాలని, గ్రామంలోని సమస్య లను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా తోడ్పాటు అందించాలని తెలిపారు.

# అభివృద్ధి కావాలా దౌర్జన్యం కావాలా మీరే నిర్ణయించండి

**- నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి**



**శివ్వంపేట డిసెంబర్ 15 జనంసాక్షి :** శివంపేట గ్రామంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వారాల గణేష్ ను అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించవలసిందిగా కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఆవుల రాజిరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం ఆయన మండల కేంద్రమైన శివంపేటలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థికీ మద్దతు గా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా జరిగిన సభ లో ఆయన మాట్లాడుతూ గత 5 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో మంది భూములను గుంజుకోవడమే వారికి ఎజెండాగా మారించన్నారు. లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి కెసిఆర్ ఫాంహౌజ్ లో బోర్ల పండుకున్నాడని చెప్పారు. ప్రజాపాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకు 18 గంటలు శ్రామిస్తూ, రైతు భరోసా, రైతుబీమా, ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు సరఫరా, పేదలకు రేషన్ కార్డులు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం, రూ. 500 కే గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్యశ్రీ పేదలకు ఉచిత వైద్యం అందించడానికి దానిని 5 లక్షల నుంచి 10 లక్షల కు పెంచడం జరిగిందని ఆవుల రాజిరెడ్డి గుర్తు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, స్థానిక సర్పంచ్ అభ్యర్థి వారాల గణేష్, నాయకులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, సయ్యద్ దావూద్, బిస్కుంద్ అంజయ్య లు మాట్లాడుతూ తాజా మాజీ శివ్వంపేట గ్రామపంచాయతీ పాలకవర్గం వారి పదవి కాలంలో అనేక అక్రమాలకు పాల్పడ్డారని, స్థానికంగా ఉన్న ఒక రైస్మిల్ యజమానులు, తూప్రాన్ నర్సాపూర్ రోడ్డు అనుకొని షట్టర్లు నిర్మించినందుకును గ్రామ పంచాయతీ అనుమతుల పేరుతో, అక్కడ భూ వివాదం రగిలించి, ఆ యజమాలను, బెదిరించి, వారిని భయభ్రాంతులకు గురిచేసి వారి నుంచి 40 లక్షల రూపాయలు వసూలు చేశారని ఆరోపించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ తరపున షట్టర్లు నిర్మిస్తే, ఒక్కొక్క షటర్ దారుడి నుంచి 40 వేల రూపాయలు చొప్పున వసూలు చేశారని గుర్తు చేశారు, గ్రామంలోని కొంతమంది యువకులకు 5 వేలు, 3 వేలు ఇస్తూ, వారిని తాగుబోతులుగా మత్తు పదార్థాలు అలవాటు చేశారనీ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఇప్పటికి 30 సంవత్సరాలు దాటిన యువకులకు వివాహాలు కూడా జరగడంలేదని వాపోయారు. అంతేకాదు వారి దౌర్జన్యాలు పరాకాష్టకు చేరినటువంటి వివక్షత, మోసపూరిత విధానాలు పంచరంగుల ప్రచారాలు, దంబికాలు, మహిళలకు డబ్బు ఇచ్చి దావతు చేసుకోమని చెప్పి ఇతర ప్రదేశాల పంపిస్తుండగా మార్గమధ్యంలో రోడ్డు ప్రమాదం జరిగి, గ్రామానికి చెందిన ఒక మహిళ మరణించడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు గుర్తు చేశారు. గ్రామంలోనీ ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం అంతర్భాగంగా ఉన్న ప్రభుత్వ హెూమియో పాతి దవాఖానను కూల్చివేయడం ద్వారా ఆ దవాఖాన ఇతర ప్రదేశానికి తరలిపోయిందని నవీన్ గుప్తా చెప్పారు. స్థానికంగా ఉన్న బురుజుకు, రోడ్డుపై ఉన్న డివైడర్లకు రంగులు వేస్తామని, స్థానికంగా ఉన్న ప్రైవేటు వైద్యుల నుంచి, అలాగే మాంసం దుకాణదారుల నుంచి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేశారన్నారు.

2012 నుంచి 2018 వరకు ప్రభుత్వ పనులు చేసే కాంట్రాక్టర్లను బెదిరించి, వారి నుంచి అయితే 30 శాతం కమిషన్ లేదంటే ఫిర్యాదు, దరఖాస్తు ఇలా వ్యవహరించి, గ్రామంలో వారిని భయభ్రాంతులకు గురిచేశారన్నారు, అదేవిధంగా అమాయకుల పెంట స్థలాలను, కందకా స్థలాలను కబ్జా చేసే గ్రామంలో ఆటవిక రాజ్యం నడిపించారని బాధపడ్డారు. గ్రామపంచాయతీ రికార్డులను మాయం చేశారన్నారు. తమ కాంగ్రెస్ పార్టీ తరపున గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని నవీన్ గుప్తా లక్షలాది రూపాయల సొంత నిధులతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆధునిక అంగులతో తీర్చిదిద్దడం జరిగిందని, అదేవిధంగా కోతులను గ్రామం నుంచి తరిమి కొట్టడానికి వాహనం ఏర్పాటుచేసి కోతులను పట్టి ఇతర ప్రదేశాలలో వదిలేశామన్నారు. దానిపైన కూడా స్థానిక బీఆర్ఎస్ ఫిర్యాదు చేసి అది పనిచేయకుండా చేశారన్నారు.

ఈ సమావేశం లో స్థానిక కాంగ్రెస్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, మంతూరి రమేష్, కాంలేగారి సత్యనారాయణ, బిజిలిపురం సత్తయ్య, వజ్జ శ్రీనివాస్, వజ్జ నగేష్, ఇసుగారి అరుణ్, ఈసారవు రాజు, శ్రీనివాస్ గౌడ్ నాతోపాటు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే, ఎంపీ సహకారంతో గ్రామాభివృద్ధి చేస్తా

**బాలు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి**

**పోతంశెట్టిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి పాతూరి దయాకర్ గౌడ్**

**మెదక్, డిసెంబర్ 15 (జనం సాక్షి):** బాలు గుర్తుకు ఓటు వేయండి... సర్పంచిగా ఆశీర్వదించండి... ఎమ్మెల్యే, ఎంపీ సహకారంతో గ్రామ అభివృద్ధికి కంకణ బద్ధుడనై పనిచేస్తానని పోతన శెట్టిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి పాతూరి దయాకర్ గౌడ్ ఓటర్లను అభ్యర్థించారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతనశెట్టిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో చివరి రోజు అయిన సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బాలు గుర్తుకు ఓటు వేయాలని... కులాల కతీతంగా గ్రామ అభివృద్ధికి పనిచేస్తానన్నారు. ఈ సందర్భం గా మహిళలు పాటలు పాడుతూ నీరాజనాలు పట్టారు. అభ్యర్థి పాతూరి దయాకర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో మురికి కాలువ సమస్య తీవ్రంగా ఉందని, ప్రచారంలో ఇల్లిళ్లు తిరిగితే ఎక్కడికక్కడ సమస్యలు తన దృష్టికి వచ్చాయని వాటి పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే సహకారం, ఎంపీ రఘునందన్ రావు సహకారంతో అభివృద్ధి పనులు చేపడతానన్నారు. బాలు గుర్తుకు ఓటు వేసి గ్రామ సర్పంచిగా ఆశీర్వదించాలని వేడుకున్నారు.

# హుస్నాబాద్ నాగారం పాఠశాలలో హెచ్‌ఎం వేధింపుల ఆరోపణలు - చర్యలు తీసుకోవాలని డిమాండ్

**హుస్నాబాద్ డిసెంబర్ 15 జనం సాక్షి:** హుస్నాబాద్ నాగారం పాఠశాలలో హెచ్ఎం ఒక దళిత మహిళను లైంగికంగా వేధింపులకు గురిచేసిన ఘటనకు సంబంధించిన అంశాల్లో తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారాన్ని దాచిపెట్టేందుకు ఉపాధ్యాయ సంఘం నాయకులు రూ.2 లక్షలు ఖరీదు కట్టినట్లు తెలుస్తుంది. ఈ ఘటనలో పాత్ర పోషించిన ఉపాధ్యాయ సంఘం నాయకులను వెంటనే సస్పెండ్ చేసి, సంబంధిత వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, మేధావులు, ప్రజాసంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) గారు తగిన చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

# మూడవ దశ గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

**బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు**

**జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు**



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 15 (జనం సాక్షి):** మూడవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు. ఈ ఎన్నికలు జరుగుతున్న మండలాల్లో బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు మెదక్ జిల్లా పరిధిలోని కుల్చారం, కౌడిపల్లి, నర్సాపూర్, చిలిపిచేడ్, శివంపేట్, ఎల్దుర్తి, మసాయిపేట్ అనే మొత్తం 7 మండలాల పరిధిలో అమలులో ఉంటాయని స్పష్టం చేశారు. ఈ మండలాల పరిధిలో గుమికూడటం, సమావేశాలు, ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధించబడిందని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు 15-12-2025 సోమవారం సాయంత్రం 5:00 గంటల నుండి ఎన్నికలు పూర్తయ్యే వరకు అమలులో ఉంటాయని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు పోలీసు బందోబస్తు పటిష్టంగా కొనసాగుతుందని, పోలింగ్ కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేశామని వివరించారు. ఈ నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఎవరైనా చట్టాన్ని అతిక్రమించినా, శాంతిభద్రతలకు భంగం కలిగించినా, వెంటనే చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు. ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు జిల్లా ప్రజలు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని, ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా నిర్భయంగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు.

# ఘనంగా పిఎంఆర్ జన్మదిన వేడుకలు

**సదాశివపేట, డిసెంబర్ 15( జనం సాక్షి)** సదాశివపేట పట్టణంలోని పీఎంఆర్ క్యాంపు కార్యాలయంలో కంది గ్రామానికి చెందిన మన్నే మల్లేష్ తన మిత్రులతో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజుని కలిసి వారిని శాలువాతో సన్మానించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మల్లేశం మాట్లాడుతూ పి.ఎం.ఆర్ జనం మెచ్చిన నాయకుడని, వారు చేసిన సేవలు ఎన్నటికీ మరువలేమని, రాబోయే రోజుల్లో మా నాయకునికి మంచి అవకాశాలు రావాలని మేమందరం మనస్ఫూర్తిగా ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తామన్నారు. ఇట్టి కార్యక్రమంలో కంది గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో విజయం సాధించాలి : మెదక్ ఎంపీ



**పాపన్నపేట, డిసెంబర్ 15 (జనంసాక్షి) :** రాబోయే ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లో భాజపా సత్తా చాటి విజయం సాధించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పార్టీ శ్రేణులకు సూచించారు. సోమవారం పార్టీ మండల నాయకులు హైదరాబాద్ లోని ఎంపీ స్వగృహంలో మర్యాద పూర్వకంగా ఆయనను కలిశారు. వచ్చే ఎన్నికల్లో భాజపా కమలం గుర్తుతో పోటీ ఉన్నందున సత్తా చాటాలని,15 ఎంపీటీసీ స్థానాలు,జడ్పీ స్థానం కైవసం చేసుకునే దిశగా నాయకులు అహర్నిశలు కృషి చేయాలని వారికి ఎంపీ దిశా నిర్దేశం చేశారు. త్వరలో భాజపా లోకి భారీ చేరికలు ఉంటాయని, మండలంలో పార్టీ బలోపేతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గాజులగూడెం గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పుట్టల మల్లేశం ఎంపీ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈసందర్భంగా మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి,ఉపాధ్యక్షుడు భాగేష్,నాయకులు మల్లేశం,నాగభూషణం,గౌస్,సాయిలు,మురలి,బాబు,శంకరయ్య తదితరులు ఉన్నారు.



## చేర్యాల మండలంలో పలు పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన కలెక్టర్

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 15 :**
చేర్యాల మండలంలోని పలు గ్రామాల్లో పలు పోలింగ్ స్టేషన్లను జిల్లా కలెక్టర్ హైమావతి పరిశీలించారు. వేచరేణి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాల,గుర్జకుంట జిల్లా పరిషత్ ఉన్నత,ప్రాథమిక పాఠశాల, నాగపురి ఉన్నత,ప్రాథమిక పాఠశాల, కడవేర్గు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించారు. పోలింగ్ స్టేషన్లలో ఓటర్లకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి, ఏలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని,ముఖ్యంగా దివ్యాంగులకు సరైన సదుపాయాలు ఉండేలా చూసుకోవాలి, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని తెలిపారు.

## మంత్రిని కలిసిన చిన్న చెల్మేడ సర్పంచ్‌గాయత్రి

**సంగారెడ్డి, డిసెంబర్ 15( జనం సాక్షి)**
మునిపల్లి మండలంలోని చిన్న చల్మెడ సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన రుద్ర గాయత్రీ కృష్ణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సిహ ను కలిశారు. సోమవారం సంగారెడ్డి లోని మంత్రి నివాసంలో గ్రామస్తులతో మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ
గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామంలోని మౌలిక వసతులు, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్ ఉసేన్నగారి రాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రుద్ర కృష్ణ, వార్డు మెంబర్లు, పెద్ది వీరన్న, మాటూరి జ్యోతి,లక్ష్మి, వీరయ్య స్వామి, దేవమ్మ, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# ఎం.ఎస్. అగర్వాల్ పరిశ్రమలో భారీ పేలుడు

### - ఒకరు మృతి - కంపెనీ వద్ద గ్రామస్తులు ఆందోళన



**తూప్రాన్, డిసెంబర్ 15( జనం సాక్షి):**
మనోహరాబాద్ మండలంలోని రంగాయపల్లి సమీపంలో ఉన్న ఎం ఎస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమలో బట్టి వద్ద సోమవారం భారీ పేలుడు సంభవించింది. ఎమ్మెస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమలో సోమవారం ఒక్కసారిగా



భారీ శబ్దంతో బాయిలర్ పేలి, భారీగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో అన్ను విశ్వకర్మ (37) అనే కార్మికుడు మృతి చెందగా, బీహార్ కు చెందిన రాజేష్ పండేతో పాటు మరో కార్మికుని కి తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు గాయపడ్డ క్షతగాత్రులు ఇద్దరు చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. సంఘటన జరిగిన వెంటనే పరిశ్రమ యాజమాన్యాలు వెంటనే అక్కడనుండి పరారయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి శ్రీ రంగాకృష్ణ ఎస్ఐ సుభాష్ గౌడ్ పరిస్థితిని సమీక్షించారు. పరిశ్రమ ఎదుట, గ్రామస్తులు, కార్మికులు సుమారు నాలుగు, ఐదు గంటల పాటు ఆందోళన నిర్వహించారు. ఘటన జరిగిన వెంటనే పోలీసులు భారీగా మోహరించారు. ఎమ్మెస్ అగర్వాల్ పరిశ్రమలో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నా, సంబంధిత అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహిస్తున్న అనే ఆరోపణలు మెండుగా ఉన్నాయి. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఇలాంటి ప్రమాదకర పరిశ్రమలు, గ్రామానికి ఆనుకోవడం ప్రమాదకరమని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రమాదకర పరిశ్రమలను, ఇక్కడి నుండి వెంటనే తరలించి సుదూర ప్రాంతాలకు తరలించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కార్మికుల, గ్రామస్తుల ఆందోళనతో పరిశ్రమ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తమ ప్రాణాలకు ఎక్కడ ముప్పు కలుగుతుందో అని, స్థానికులు తీవ్ర భయాందోళన గురవుతున్నారు.

## చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స విధానం ప్రాణానికే సంకట

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 15 :**




ఎన్నో దశాబ్దాల కాలం నుండి ఈ దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సరైన వసతులు లేక, వసతులు ఉన్న డాక్టర్ల పనితీరు బాగోలేక ప్రజలు అనేక ఇబ్బందులు పడిన సంఘటనలు చాలానే చూశాం. ప్రభుత్వ ఆసుపత్రులకు నిరుపేద లేదా అత్యవసర పరిస్థితుల్లో వెళ్తారు. అలా వెళ్ళిన వారికి సరైనా చికిత్స అందుతుందా అంటే దానికి సమాధానం ఎవరూ చెప్పలేరు. అందుకు ఉదాహరణ చేర్యాల మండలంలో గత నవంబర్ నెలలో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు తన విధులకు టూవీలర్ పై వెళుతూ కింద పడడంతో చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ పనిచేసే డాక్టర్లు ఉన్న నిర్లక్ష్యంగా ఒక కాంపౌండర్ తో కుట్లు వేయించి, ఒక టీటీ ఇంజక్షన్, ఆంటీబయాటిక్ ఇంజక్షన్లు వేయించి కొన్ని మందులు ఇచ్చి నాలుగు రోజుల్లో వేసిన కుట్లు మానిపోతాయని చెప్పడంతో నమ్మిన ఉపాధ్యాయురాలు ఇంటికి వెళ్లగా నాలుగు రోజుల తర్వాత నొప్పి ఎక్కువ అవ్వడంతో ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా కుట్లు సరిగా వేయకపోవడంతో ఆ భాగమంతా ఇన్ఫెక్షన్ సోకి దాదాపు 8 రోజులు ప్రైవేట్ ఆస్పత్రిలోనే చికిత్స చేయించుకోవాల్సిన అవసరం ఏర్పడింది, దాని ప్రభావం దాదాపు 20 రోజులు నడవలేని స్థితికి చేరుకొని ఆ ఉపాధ్యాయురాలు ఈ మధ్యనే బయటికి వచ్చి చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన విషయాన్ని మీడియా ప్రతినిధులకు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపు పొందిన డాక్టర్లు వారి డ్యూటీ సరిగ్గా చేయక వారి కిందిస్థాయి ఉద్యోగులతో పనిచేపిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతున్నారని దానికి నిదర్శనమే నేను, ఇలాంటి సంఘటనలతోనే ప్రభుత్వాసుపత్రులపై ప్రజలకు నమ్మకాన్ని కోల్పోతుందని, ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు కళ్ళు తెరిచి ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న పనితీరును క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు చేపట్టకపోతే ప్రజల ప్రాణాలకు భారీ నష్టం జరుగుతుందని తెలిపారు.

## “తోబుట్టువుకు భారమవుతున్నా ఆదుకోండి”

<u>ఆదుకుంటే జీవితాంతం రుణపడి ఉంటా</u>

<u>ఓ దివ్యాంగుడి కన్నీటి గాథ</u>

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 15 :** అమ్మ లేదు నాన్న లేదు, సరైన ఆర్థిక స్థితిగతులు లేవు, పని ఉన్న చేయడానికి శరీరంలో సత్తువలేదు,నాకు నేనుగా ఏలా బ్రతకాలి? ఏమి చేసుకొని బ్రతకాలి? ఎవరైనా కాస్తంత సహాయం చేస్తే నాకున్న ఈ మూడు చక్రాల బండి మీదనే ఏదైనా చిన్న వ్యాపారం చేసి జీవనం సాగిస్తానని, దాతల సహాయం కోసం చేర్యాలలోని కొత్త బస్టాండ్ దగ్గర చేతులు జోడించి ఆదుకోండి సారు.. అంటూ అర్జిస్తున్న ఓ దివ్యంగుడు కథనం కలచి వేసింది. సిద్దిపేట జిల్లా దూల్మిట్ట గ్రామానికి చెందిన తమ్మడి రాజు కు చిన్న వయసులోనే తల్లి, ఊహ వచ్చాక తండ్రి చనిపోయారు. తోబుట్టువులు అన్న,ఇద్దరు అక్కలు ఉన్నారు. అన్న పెళ్లి



చేసుకొని ఉన్న ఒక్క ఇల్లును అన్ననే తీసుకొని వదిలేశాడు. ఇద్దరు అక్కలకు పెళ్లిళ్లు కాగా పెద్ద అక్క బావతో కలిసి దూల్మిట్టలోనే రాజు కోసం ఓ ఇంటిని కిరాయికి తీసుకొని చూసుకుంటూ ఉంటున్నారు. తనకు వచ్చే పెన్షన్ ఎటు సరిపోవటం లేదు.ఇటీవలే ఈ మూడు చక్రాల బ్యాటరీ ట్రై సైకిల్ ను హైదరాబాద్ లోనీ అలీమ్ కో సంస్థ వారు ఇచ్చారు. ఈ బండితోనే ఏదైనా వ్యాపారం చేసుకుని బ్రతుకుదామని ఎంతో ఆరాటం ఉంది కానీ పైసలు లేక బండికి సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నాడు. ఎవరైనా దాతలు సహకరించి తనకున్న మూడు చక్రాల బండిని కొంత వ్యాపారానికి అనుకూలంగా మార్చి ఇవ్వగలిగితే తన జీవితాన్ని వెల్లదీసుకుంటానని కన్నీరు కారుస్తూ తెలిపారు. ఎవరైనా తనకు సహాయం చేయాలనుకుంటే నేరుగా తన 8367625607 ఫోన్ నెంబర్ కు చేయండి అని వేడుకున్నాడు.

# ఎన్నికల ఖర్చుల వివరాలను లిఖితపూర్వకంగా వెల్లడించాల్సిందే

<u>లేనిచో ఎన్నికైన సర్పంచులు,వార్డు సభ్యులను రద్దు చేస్తాం</u>

<u>జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు కే.రాకేష్</u>

**న్యాల్ కల్, డిసెంబర్ 15, (జనం సాక్షి) :**
స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులు 45 రోజుల్లోపు ఎన్నికల వేళ ఖర్చు చేసిన వివరాలను తప్పనిసరిగా లిఖితపూర్వకంగా ఎన్నికల అధికారులకు నివేదికలను సమర్పించాలని, లేనిఎడల గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులను రద్దు చేయనున్నట్టు.. ఓడిన సర్పంచులు, వార్డు సభ్యులు మూడు సంవత్సరాల పాటు పలు ఎన్నికల్లో పోటీ చేసే అర్హతను కోల్పోతారని జిల్లా ఎన్నికల పరిశీలకుడు కే.రాకేష్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో జిల్లా వ్యయ సహాయ పరిశీలకుడు శివలింగ వరప్రసాద్, మండల ఎన్నికల అధికారిణి ఇఫత్, తహసిల్దార్ ప్రభు, ఉప తహసిల్దార్ రాజిరెడ్డి, ఆర్ ఐ శ్యామ్ రావు, తదితరులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ నెల17న జరగనున్న పంచాయతీ ఎన్నికల నిర్వహణ, సౌకర్యాల ఏర్పాటుపై సమీక్షించారు. సర్పంచ్ పదవి కోసం పోటీచేసిన అభ్యర్థులు రూ:1:50 లక్షలు, వార్డు సభ్యులు రూ:30 వేల మేరకు మాత్రమే ఖర్చు చేయాలని, అందుకు సంబంధించిన ఖర్చుల వివరాలను లిఖితపూర్వకంగా వివరించాలని సూచించారు. అనంతరం ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు.



# బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి

## రంగంపేటలో కాంగ్రెస్, టిఆర్ఎస్ కార్యకర్తల బాహాబాహీ - నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి





**మెదక్, డిసెంబర్ 15 (జనం సాక్షి ):**
కెసిఆర్ పాలనను, ఇప్పటి కాంగ్రెస్ పాలన ను బేరీజ్ వేసుకొని గ్రామ పంచాయతీ ఎన్నికలలో బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లాలోని కొల్చారం మండల వ్యాప్తంగా కోనాపూర్, పైతర, తుక్కాపూర్, రంగంపేట, సంగాయిపేట, చిన్నగంపూర్, కిష్టాపూర్, అప్పాజీపల్లి గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో రైతు బందు, వ్యవసాయానికి 24 గంటల కరెంటు సరఫరా, రైతు బీమా, గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర కల్పించాడన్నారు. 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను గాలికి వదిలేసింది అన్నారు. కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇచ్చిందా... వృద్ధులకు పింఛన్ 4000 రూపాయలకు పెంచాడా... మహాలక్ష్మి కింద 2500 రూపాయలు ఇస్తున్నారా?... సన్నబడ్లకు బోనసిస్తున్నారా... అని ప్రశ్నించారు. ఈ విధంగా రైతులకు చేసిన మోసాలను ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పాలనలో దౌర్జన్యాలు పెరిగిపోయాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్ గుప్తా, మండల యువత విభాగం అధ్యక్షులు సంతోష్ రావు, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ముఖ్యంగారి సంతోష్ కుమార్, వరిగుంతం సొసైటీ చైర్మన్ చిన్నారం ప్రభాకర్, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, సంతోష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఆయా గ్రామాలలో పోటీలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులు మోత్కు మల్లేశం, రవితేజ రెడ్డి, దొడ్ల ఆంజనేయులు, అరిగే స్వర్ణలత విజయ్ కుమార్, పుర్రె కాంతమ్మ, పులిబోయిన మల్లేశం, ధనరాజ్, గోదావరి, మహేష్, తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**కాంగ్రెస్, బి ఆర్ ఎస్ కార్యకర్తల బాహాబాహీ. రంగంపేటలో ఉద్రిక్తత**

మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం చివరి రోజైన సోమవారం కొల్చారం మండలం రంగంపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. గ్రామపంచాయతీ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పాటలతో బతుకమ్మ ఆడుతూ ఉండగా రంగంపేట లో ఎన్నికల ప్రచారం కోసం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కాన్వాయ్ వచ్చింది. ఎమ్మెల్యే కాన్వాయ్ కి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అడ్డుపడడంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. దీంతో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కారు నుండి దిగి నడుచుకుంటూ కార్యకర్తలు ఎన్నికల ప్రచారం కోసం రంగంపేట కింది బజార్ వైపు వెళ్లారు. అయినప్పటికీ ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. సమయానికి కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మోహినుద్దీన్ స్పందించి వర్గాలను తన సిబ్బందితో కలిసి నెట్టివేసి శాంతింపజేశారు. దీంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది.

**సునీత రెడ్డి గన్మెన్లు కాంగ్రెస్ కార్యకర్తలను నెట్టివేయడం వల్లే గొడవ :**

గొండ అనిత, కాంగ్రెస్ అభ్యర్థి.

గొడవకు కారణం ఎమ్మెల్యే అనుచరులే రంగంపేటలో ఉద్రిక్తత కు కారణం ఎమ్మెల్యే అనుచెరులే అని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన రంగంపేట సర్పంచ్ అభ్యర్థి గొండ అనిత, మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్ లు అన్నారు. గ్రామపంచాయతీ ముందు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆటపాటలతో పక్కన ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా సునీత రెడ్డి కాన్వాయ్ వెళ్లేందుకు పక్కన రోడ్డు ఉన్నప్పటికీ ఎమ్మెల్యే అనుచరులు, ఎమ్మెల్యే గన్మెన్ లు, లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మహిళలను నెట్టివేయడంతో గొడవ జరిగింది అన్నారు. గొడవకు ఎమ్మెల్యే గన్మెన్లు ఆమె అనుచరులే కారణమని వారు ఆరోపించారు.

# ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనం

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**
**స్థానిక ఎన్నికల్లో 65 శాతానికి పైగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఘన విజయం**
**మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో 7వ గ్యారంటీ అమలు**
**ప్రజలు మోపిన బాధ్యత మరింత పెరిగింది**



**మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 15(జనం సాక్షి )**
:ప్రజా ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన విశ్వాసం, వారి ఆశీస్సులే గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘన విజయానికి మూలకారణమని గౌరవ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ఇటీవల ముగిసిన స్థానిక పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని మహబూబ్‌నగర్ మరియు హన్వాడ మండలాల్లో లి65 శాతం పైగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా , వార్డు సభ్యులుగా గెలుపొందడంలి ప్రజల స్పష్టమైన తీర్పుగా ఆయన అభివర్ణించారు. ఈసారి కాంగ్రెస్ పార్టీకి గణనీయంగా ఓట్ల శాతం మరియు సీట్లు శాతం పెరిగినట్లు తెలిపారు, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు గ్రామ గ్రామాన ప్రజలకు చేరుతున్నందువల్లే కాంగ్రెస్ పార్టీకి ఈ స్థాయి మద్దతు లభించిందని ఆయన స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల అనంతరం జరిగిన ఎంపీ ఎన్నికల్లోనే కాకుండా, తాజాగా జరిగిన స్థానిక పంచాయతీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటర్ల మద్దతు మరింత పెరగడం ప్రజలు ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకానికి ప్రత్యక్ష నిదర్శనమని అన్నారు. ఈ ఫలితాలు ప్రభుత్వ పనితీరుకు ప్రజలు ఇచ్చిన మద్దతు మాత్రమే కాకుండా, కాంగ్రెస్ పార్టీపై వారు మోపిన బాధ్యతను కూడా సూచిస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజలకు అండగా నిలిచే పార్టీ అని, మాటలకంటే చేతలతోనే ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న పార్టీగా నిలిచిందని ఆయన అన్నారు. గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, పేదల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల ఫలితాలు ప్రతిపక్షాలకు ప్రజలు ఇచ్చిన స్పష్టమైన సందేశమని, ప్రజల ఆకాంక్షలను పట్టించుకోని రాజకీయాలకు ఇక కాలం చెల్లిందని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని వ్యాఖ్యానించారు. ప్రజలు చూపిన విశ్వాసానికి తగ్గట్టుగా మరింత నిబద్ధతతో, బాధ్యతాయుతంగా పని చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతిపక్ష సర్పంచులు తన వద్దకు వచ్చినా ఎలాంటి వివక్ష లేకుండా సహకరిస్తామని, అందరినీ కలుపుకొని నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్.పి. వెంకటేష్, మారెపల్లి సురేందర్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# వీరభద్రుడికి.."భక్తుల రుద్రాభిషేకం"..!

## శబరిమలైకి తరలి వెళ్లిన అయ్యప్ప స్వాములు



**న్యాల్ కల్, డిసెంబర్ 15, (జనం సాక్షి) :** ప్రఖ్యాతిగాంచిన రాయికోడ్ శ్రీ వీరభద్రుడికి భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. న్యాల్ కల్ కు చెందిన అయ్యప్ప స్వాములు, పలువురు భక్తులు సోమవారం శ్రీ వీరభద్రుడికి ప్రత్యేకంగా వృద్ధాభిషేకాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కుటుంబ సమేతంగా పలువురు భక్తులు అభిషేకాన్ని నిర్వహించిన అనంతరం వందల సంఖ్యలో అయ్యప్ప స్వాములు జహీరాబాద్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి శబరిమలై పుణ్యక్షేత్రానికి ఇరుముడితో తరలి వెళ్లారు. కార్యక్రమంలో భక్తులు వెంకట్, పద్మ, శ్రీధర్, దీపక్, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

**- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**



**జడ్చర్ల, డిసెంబర్ 15 (జనంసాక్షి):**
గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కోరారు. సోమవారం జడ్చర్ల మండలంలోని గంగాపూర్, చర్లపల్లి, నస్రుల్లాబాద్, నస్రుల్లాబాద్ తాండ, తదితర గ్రామాలలో డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ తో కలిసి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రచారంలో పాల్గొని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమాలలో జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కాంగ్రెస్ కౌన్సిలర్లు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ గ్రామాన కాంగ్రెస్‌కు బ్రహ్మరథం


**- శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రెడ్డి**

**వనపర్తి బ్యూరో డిసెంబర్ 15 జనంసాక్షి :** కాంగ్రెస్ మద్దతుతో గెలిచిన సర్పంచులతో కొందరు సన్నాసులు చీకటి ఒప్పందాలకు పాల్పడుతూ ఫోటోలు దిగుతూ ప్రజల ముందు నిస్సిగ్గుగా నీతులు వల్లిస్తున్నారని ఇలాంటి రాజకీయ వ్యభిచారానికి పాల్పడి నాయకులను ప్రజలు ఎప్పటికీ నమ్మబోరని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు.సోమవారం పెబ్బేరు మండలంలోని రంగాపురం, జనంపల్లి, బూడిదపాడు, పాతసుగుర్, కొత్త సూగూరు, యాపర్ల , గుమ్మడం, గుమ్మడంతాండ, అయ్యవారిపల్లి, పాత పల్లి, గ్రామాలలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే గారికి స్వాగతం పలుకుతూ డప్పు వాయిద్యాల మధ్యన నృత్యాలు చేస్తూ పూల వర్షం కురిపించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో నాయకులు గా చలామణి అయ్యే కొందరు చీకటి ఒప్పందాలకు పాల్పడుతూ కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారానికి తెర లేపారన్నారు.కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి పనిచేసే వారికి మాత్రమే కాంగ్రెస్ పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని రాజకీయ లబ్ధి కోసం, కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకొనే వారిని దగ్గరకు కూడా రానివ్వకూడదన్న మాటలను,కొందరు సన్నాసులు వక్రీకరించి శునకానందం పొందుతున్నారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి , పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదుని రెడ్డి , ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి , వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ,వనపర్తి పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్ , పట్టణాధ్యక్షులు వెంకట్రాములు,నాయకులు రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి, సత్యం, రాములు యాదవ్ ,వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ ,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఓడిపోయిన వారు అధైర్య పడొద్దు

**- మాజీ మంత్రి లక్ష్మారెడ్డి**

**జడ్చర్ల, డిసెంబర్ 15 (జనంసాక్షి):** గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఓడిపోయిన వారు అధైర్య పడవద్దని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం నవాబ్ పేట్ మండల కేంద్రంలో నూతనంగా విజయం సాధించిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సన్మానించారు. గ్రామాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు మాత్రమే కనిపిస్తున్నాయని, ప్రజల ఆశీర్వాదంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు సర్పంచ్ లుగా సత్తా చాటారని, నూతనంగా గెలిచిన సర్పంచ్ లు గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికల సమయంలో పోతిరెడ్డిపల్లి యువత వినూత్న ప్రచారం



**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 15:** సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామ యువత ఓటు హక్కుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సోమవారం వినూత్నంగా కార్యక్రమానికి స్వీకారం చుట్టారు. పోరెడ్డి అనిల్ కుమార్ నేతృత్వంలో గ్రామ యువకులు ఓటుకు నోటు వద్దు, ప్రజాస్వామ్యం కాపాడుకుందాం, రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలో ప్రచారం చేశారు. గ్రామ ప్రజలు డబ్బుకు, మందుకు ప్రలోభాలకు లోనై ఐదు సంవత్సరాలు అంధకారంలోకి వెళ్లకుండా సరైన వ్యక్తిని ఎన్నుకొని గ్రామ అభివృద్ధికి సహకరించాలని, గ్రామస్తులందరూ తప్పకుండా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## ముగిసిన మూడవ ఎన్నికల ప్రచార పర్వం

**- మద్యం,డబ్బులపై అభ్యర్థులు ఫోకస్**



**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 15(జనం సాక్షి)** గ్రామపంచాయతీ మూడవ విడత ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది కేటాయింపు కొరకు మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు.ఈనెల 17న ఎన్నికలు జరిగే జిల్లాలోని ఆలంపూర్,ఇటిక్యాల,మానవ-పాడు,ఉండవెల్లి, ఎర్రవల్లి మండలాల్లో మొత్తం 700 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఏకగ్రీవాల అనంతరం మిగిలిన 638 పోలింగ్ కేంద్రాలలో మద్యం,డబ్బులు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో 1,00,372 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నట్లు ఆయా మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాలలో మద్యం, డబ్బును పెద్ద ఎత్తున పంపిణీ కి ఉంచుకున్నట్లు, దీనితోపాటు డబ్బులను కూడా సమకూర్చుకొని నగదు తో పాటు ఫోన్ పే చేసి ఓటర్లను ఆకర్షిస్తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు గుసగుసలాడుతున్నారు. నడిగడ్డ ప్రాంతంలో ఇప్పుడు జరిగే ఎన్నికలు రాయలసీమ ప్రభావం ఉంటుందని దీనిపై పోలీస్, జిల్లాస్థాయి ఉన్నతాధికారులు దృష్టిపెట్టి మద్యం ,డబ్బుల పంపకంపై ఉక్కు పాదం మోపాలని ఆయా గ్రామాల ప్రజలు అనుకుంటున్నారు. ఏదేమైనా ఈనెల 17న జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల పై పోలీస్, జిల్లా స్థాయి ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి వస్తుంది ఆయా గ్రామ ప్రజలు అనుకుంటున్నారు.



## నూతన సర్పంచులు అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

**- మంత్రి దామోదర రాజనర్సింహ**

**సంగారెడ్డి, డిసెంబర్ 15( జనం సాక్షి)** గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా విజయం సాధించిన సర్పంచులు అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. సోమవారం సంగారెడ్డి మంత్రి నివాసానికి మునిపల్లి మండలంలోని కంకోల్ సర్పంచిగా ఎన్నికైన మమత నగేష్ వెళ్లి మంత్రి కలిశాను. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నూతనంగా సర్పంచులుగా గెలిచినవారు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి అన్నారు. గ్రామంలోనే ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందేలా చూడాలని మంత్రి సర్పంచ్ కు ఆదేశించారు.

## బాల్ వివాహ ముక్త్ భారత్ 100 రోజుల ప్రచారం




**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 15 (జనం సాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా న్యాయ సేవల అధికార సంస్థ ఆధ్వర్యంలో బాల్ వివాహ ముక్త్ భారత్ 100 రోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా గద్వాల రైల్వే స్టేషన్ ప్రాంగణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ బి.శ్రీనివాసులు పాల్గొని, ప్రజలకు బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, బాలల హక్కులు, బాల్యవివాహాల నిషేధ చట్టం 2006లోని ముఖ్యమైన నిబంధనలపై వివరించారు. బాల్యవివాహాలు చట్టవిరుద్ధమని, అలాంటి ఘటనలు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. బాల్యవివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరి బాధ్యతను వివరించారు. బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు సమాజం సమిష్టిగా ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100, చైల్డ్ లైన్ నెంబర్ 1098 కు సంప్రదించాలని తెలిపారు. తద్వారా ప్రజల్లో చైతన్యం పెంపొందించి, బాల్యవివాహాల నివారణకు దోహదపడాలని జిల్లా న్యాయ సేవల అధికార సంస్థ, గద్వాల ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో ఆర్. పి. ఎఫ్ కానిస్టేబుల్ దీప్తి, పారా లీగల్ వాలింటీర్ పరశురాముడు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో వీరశైవ లింగాయత్‌లు గెలువు

**- త్వరలో సర్పంచులకు ఘన సన్మానం - జిల్లా అధ్యక్షులు ఇప్ప పల్లి నర్సింలు**



**సంగారెడ్డి, డిసెంబర్ 15 (జనం సాక్షి)** రెండు విడతలలో జిల్లాలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులుగా వీరశైవ లింగాయత్ అభ్యర్థులు ఘన విజయం సాధించాలని సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో వీరేశైవ (లింగయత్) సమాజానికి చెందిన అభ్యర్థులు ఘన విజయం సాధించడం శుభ పరిణామన్నారు. ఈ గెలుపు వీరేశైవ సమాజ ఐక్యతను, ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని చాటుతున్నాయన్నారు. సర్పంచులుగా గెలుపొందిన వారికి త్వరలో వీరశైవ లింగాయత్ సమాజం తరపున ఘనంగా సన్మానిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## అభివృద్ధి చేస్తాను నమ్మకం ఉంచండి

నెలకొన్న త్రాగునీరు సమస్య, రైతులకు సాగునీరుకి ఇబ్బంది పడుతున్న సమయంలో కాలువలో పేరుకుపోయిన జమ్మును తొలగించి వెంటనే రైతుల సమస్యలు తీర్చానని, గ్రంథాలయ ఏర్పాటుకు నిధులు విడుదల చేసామని, రైతులు ఇబ్బంది పడకుండా జూరాల కాలువ ద్వారా సాగునీరు అందించామని అన్నారు.మీ గ్రామాన్ని ఇంకా అభివృద్ధి చేస్తానని నాపై నమ్మకం ఉంచి బండారు రాముడు అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలను గాలికి వదిలేసారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు చీరలు పంపిణీ చేయడం, రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం, వడ్డీ లేని రుణాలు మహిళలకు డ్వాక్రా సంస్థ ద్వారా నిధులు మంజూరు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వంలోని సాధ్యమైందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, సకాలంలో పింఛన్లు, రైతులకు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా బండారు రాముడు అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న పల్లెల అభివృద్ధి దేశానికి పట్టుకొమ్మలని నానుడిని నిజం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో గ్రామాలను అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. కల్వరాల గ్రామం విద్యారంగంలో చాలా అభివృద్ధి చెందిందని అందుకే కల్వరాల గ్రామం అంటే ప్రత్యేక అభిమానం అని అన్నారు. ప్రభుత్వ రంగంలో, స్వయం ఉపాధి రంగంలో ముందంజలో ఉన్నారని కొనియా డారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట్రాజయ్య, అభ్యర్థి బండారు రాముడు,అఖిల్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందిందా లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే తగిన ఏర్పాట్లు చేసుకోవాలని, ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటిం చాలని ఉద్యోగులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, తహసిల్దార్ కమలాద్రి, ఎంఈవో బుచ్చా నాయక్ తదితరులు ఉన్నారు.

## మునపల్లి మండలంలో కాంగ్రెస్ హావ

### 21 కాంగ్రెస్ 7 బిఆర్ఎస్, రెండు స్వాతంత్ర అభ్యర్థుల విజయం



**సంగారెడ్డి, డిసెంబర్ 15( జనం సాక్షి) :** ఆదివారం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు మెజార్టీ స్థానాలు సాధించారు. కాంగ్రెస్ 21, బిఆర్ఎస్ 7 స్వతంత్ర అభ్యర్థులు ఇద్దరూ విజయం సాధించారు. (కాంగ్రెస్ బలపరిచిన సర్పంచులు) అల్లాపూర్ అంకెనపల్లి నారాయణ, ఇబ్రహీంపూర్ ల్యాగల అశోక్, పిడలోడి డప్పు సువర్ణ, పోల్కంపల్లి వీరేశం, కలపల్లి(బెలర్) గొల్ల నర్సమ్మ, మన్సాన్ పల్లి శ్రీనివాస్ రెడ్డి, బుసరెడ్డిపల్లి రేణుక, బుదేరా కోల్ కుంద మల్లేశం, చిన్నచెల్మెడ రుద్ర గాయత్రి ,పెద్దచెల్మెడ రాధాబాయి జోషి , ఖమ్మం పల్లి ప్రభుదాస్ ,కంకోల్ అబ్బెంద మమత, మునపల్లి రాజగోని సౌందర్య, పెద్ద గోపులారం బుడ్డ మల్లేశం, తక్కెడపల్లి, మాదిగ ఆనంద్, బోడపల్లి జి. అశోక్ మేళా సంఘం కే. లక్ష్మి, అంతారం బంగర గళ్ళ పవిత్ర , తాటిపల్లి రాములు, గార్లపల్లి ఈశ్వరప్ప, చీలపల్లి పట్లోళ్ల విజయలక్ష్మి, (బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచులు) మల్లికార్జునపల్లి, బేగరి మల్లేశం, హైద్లపూర్ తలారి రమేష్, గొర్రె గట్టు పి. స్వాతి మగ్దూంపల్లి కే. సరళ మాలరెడ్డిపేట ఈర్లపల్లి రాజు, మక్త క్యాసారం చాకలి శివలీల, (ఇండిపెండెంట్) బోడ్షే ట్పల్లి మల్లేశ్వరి, పెద్దలోడి హనుమంతు రాజు.











# మూడవ విడత పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు



ప్రత్యేకంగా హాజరు కౌంటర్ ను ఏర్పాటు చేసి వచ్చిన పోలింగ్ సిబ్బంది యొక్క హాజరు నమోదు చేసుకోవాలని అన్నారు. మధ్యాహ్నం 12 గంటల లోగా హాజరు కాని జోనల్ అధికారులు పి.ఓ.,ఓ.పిఓలు జాబితా రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల దగ్గర ఏర్పాట్లు సరిగ్గా చేసుకోవాలని, చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్ పంపిణి జరగాలని, .పి.ఓ లకు బ్యాలెట్ పేపర్ల తో పాటు ఫాం 9,పోలింగ్ సామాగ్రి,బ్యాలెట్ బాక్సులు పంపిణీ చేయాలని అన్నారు. ఫాం 9 ప్రకారం సర్పంచ్, వార్డ్‌ల వారీగా గుర్తులు,నోటా బ్యాలెట్ పేపర్లు చెక్ చేసుకోవాలని అన్నారు. బ్యాలెట్ పేపర్‌లు చేసుకుని సరిగ్గా ఉన్నాయని పిఓల వద్ద నుండి అక్నాలెడ్జిమెంట్ తీసుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో వెంటనే పోలింగ్ సామాగ్రి పంపిణీ చేయాలని, పోలింగ్ సామాగ్రి జనరల్, స్పెషల్, బ్యాలెట్ బాక్సులు ఆలస్యం చేయకుండా ఒకే సారి పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లలో పోలింగ్ సిబ్బందికి సరిపోయే విధంగా జన ఏర్పాట్లు చేయాలని అన్నారు.పోలింగ్ సామాగ్రి పంపిణీ తరవాత మధ్యాహ్నం 1 గంటకు బస్సుల్లో జోన్ రూట్ వారిగా ఏర్పాటు చేసిన బస్‌లలో వెళ్లాలని సూచించారు. బస్‌లు, ప్రైవేట్ వాహనాల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేయాలని అన్నారు. తహసిల్దార్‌లు 100% ఓటర్ స్లిప్స్ పంపిణీ పూర్తి చేసుకొని ఏ ఎ.స్.డి(ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్) లిస్ట్ జీ.పి వారిగా, వార్డు వారిగా పూర్తి చేసి పి.ఓ లకు అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది సంక్షేమం కు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు..పోలింగ్ సిబ్బంది బసకు తగిన విధంగా పోలింగ్ కేంద్రాల్లో పారిశుధ్యం, టాయిలెట్‌లు శుభ్రంగా ఉండేలా పంచాయతీ కార్యదర్శిలు ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ శాతం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కౌంటింగ్ కు అనువైన విశాలమైన గదిని ఏర్పాట్లు చేయాలని,స్పేస్ మనుదరించి కౌంటింగ్‌కు అవసరమైన టేబుల్స్ ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. కౌంటింగ్ గదిలో వెలుతురు ఉండాలని,టేబుల్స్ మధ్య కూడా గ్యాప్ ఉండాలని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ననుసరించి వీడియోగ్రఫీ రికార్డ్ చేయాలని అన్నారు. పోలింగ్ అయిపోగానే...రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, కౌంటింగ్ ప్రక్రియ జాగ్రత్త గా జరగాలని, వేగవంతం గా జరిగేందుకు అవసరమగు సిబ్బందిని నియమించుకోవాలన్నారు. పోల్ అయిన ఓటింగ్ శాతం కచ్చితంగా ప్రతి రెండు గంటలకు (9, 11, 1.00) ఎన్నికల అధికారులకు అందించాలని అన్నారు. ఓట్ల లెక్కింపు పూర్తి అవగానే ఎన్నికల ఫలితాలను ఆర్.ఓ, తహసిల్దార్లు, జిల్లా అధికారులకు పంపాలని, అబ్జర్వర్ అనుమతి తో ఫలితాలు ప్రకటించాలని అన్నారు. ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ కూడా వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తహసీల్దార్, ఎంపీడీఓ, మండల స్పెషల్ అధికారులు సమన్వయముగా పని చేసి పోలింగ్ ప్రశాంత వాతావరణం లో జరిగేలా కృషి చేయాలన్నారు.ఒక్కొక్క మండలం కు ఒక జిల్లా అధికారిని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లలో ఏర్పాట్లు పర్యవేక్షణకు నియమించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్.పి సి.ఈ.ఓ, ఇంచార్జి డి.పి. ఓ వెంకట రెడ్డి, ఆర్.డి.ఓ నవీన్, ట్రైనీ డి.పి.ఓ, నిఖిల, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అ“పూర్వ” (విద్యార్థుల) కలయిక



**నారాయణపేట డిసెంబర్ 14 (జనం సాక్షి):** ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాము... చదువులమ్మ చెట్టు నీడలో... అనే సినీ గేయాన్ని తలపించేలా చేశారు దాదాపు 22 సంవత్సరాల తర్వాత కలుసుకున్న ఆ విద్యార్థులు.సుదీర్ఘ కాలం గడిచాక అందరూ ఒకే చోటికి చేరి సందడి చేశారు. తాము బాల్య స్మృతులను నెమరు వేసుకున్నారు. ఒకరిని నొకరు ఆప్యాయంగా పలకరించుకుని కష్టసుఖాల గురించి మాట్లాడుకున్నారు. ఆ పూర్వ విద్యార్థుల కలయికకు నారాయణ పేట జిల్లా కేంద్రంలోని ఎయిడెడ్ వైదిక ఉన్నత పాఠశాల వేదిక అయింది.వారి ఆత్మీయ సమ్మేళనం ఆనంద వేడుకగా మారింది. నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎయిడెడ్ వైదిక ఉన్నత పాఠశాల లో చిన్నపాటి నుంచి కలిసి చదువుకున్నారు. 2003 - 04 సంవత్సరంలో పదో తరగతి ముగించుకుని ఉన్నత చదువుల కోసం.. ఉద్యోగం, వ్యాపారం, ఇతర ఆదాయ వనరుల కోసం నారాయణ పేటను వదిలి ఎక్కడెక్కడో స్థిర పడిపోయారు. ఇక అమ్మాయిలైతే పెళ్లిలు చేసుకుని అత్తారింటికి వెళ్లి పోయారు. దాదాపు 22 ఏళ్ళ తర్వాత మళ్ళీ అందరూ కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడువుగా వారం రోజుల నుంచి అందరి ఫోన్ నంబర్ల ను సేకరించి అందరికీ సమాచారం ఇచ్చారు. తమకు పాఠశాలలో చదువు నేర్పిన గురువుల (రిటైర్డ్ టీచర్స్) చిరునామాలు తెలుసుకుని, నేరుగా గురువుల ఇళ్ళకు వెళ్ళి ఆహ్వానించారు. పది రోజుల్లో అన్ని ఏర్పాట్లు చేసి తాము చిన్నప్పటి నుంచి చదువుకున్న వైదిక ఉన్నత పాఠశాలలోనే మళ్ళీ అందరూ కలుసుకున్నారు.

22 ఏళ్ళ తర్వాత కలుసుకోవడంతో చెప్పలేని సంతోషం వారి సొంతం అయింది. తరగతి గదుల్లో తాము చేసిన అల్లరి పనులు, చిలిపి చేష్టలు.. అదే పాఠశాలలో జరిగిన తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చదువు నేర్పిన గురువు లను పాదాభివందం చేసి ఘనంగా సత్కరిం చారు. పెళ్లయిన వారు తమ పిల్లా పాపలతో వచ్చి చిన్ననాటి స్నేహితులకు పరిచయం చేశారు. ఆ వాతావారణం ఒక పండగలా మారింది. పాఠశాలలో వారు చేసిన సందడి మళ్ళీ వాళ్ళను చిన్న పిల్లలను చేసింది. ఆడి పాడారు. కలిసి భోంచేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తమ పాఠశాలలోనే సంతోషంగా గడిపారు. ఆ విద్యార్థుల అపూర్వ కలయిక ఆద్యాంతం ఆనందోత్సవాల మధ్య కొనసాగింది.